ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 1 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 15 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు



# సన్‌రైజర్స్‌కు హెచ్‌సీఏ వేధింపులు

## విచారణకు సీఎం రేవంత్ ఆదేశం






**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం జరుగుతోంది. అయితే ఈ విషయంలో పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ

ఈ సంవత్సరం చివరికల్లా ప్రారంభం
నాలుగేళ్లలో 2,300 ఉద్యోగాల కల్పన
సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న పెట్టుబడుల నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్.. హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను(జీసీసీ) ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. ఆ కంపెనీ ప్రతినిధులు సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం.. ఈ ఏడాది చివరికల్లా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ వెల్లడించింది. వచ్చే నాలుగేళ్లలో దాంట్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇన్నోవేషన్ హబ్‌గా పని చేసే ఈ కేంద్రంలో..

## రాజీవ్ యువ వికాసం పథకం

# గడువు పొడగింపు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత

# సర్కారీ స్పెషాలిటీ

**రాజధానిలో 3 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు**
**సనత్‌నగర్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్**
**ఎల్బీనగర్‌లో న్యూరాలజీ, న్యూరోసైన్స్**
**అల్వాల్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ స్పెషాలిటీ**
**ఒక్కో టిమ్స్‌నూ ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**
**జూన్‌నాటికి అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్**
**మిగిలిన రెండూ ఈ ఏడాది చివరినాటికి**

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
ఇప్పటిదాకా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైనవన్నీ కూడా జనరల్ ఆస్పత్రులే. చాలా తక్కువగా స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ రోగులకు ఎంఎన్‌జే, చిన్నారుల కోసం నీలోఫర్, మానసిక రోగుల కోసం మెంటల్ ఆస్పత్రి, క్షయ రోగులకు టీబీ ఆస్పత్రి వంటివే ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు పెద్దగా లేవనే చెప్పాలి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్మిస్తున్న టిమ్స్

(తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను మూడు స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టిమ్స్‌ను ఒక్కో స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దబోతున్నారు.



# ఘనంగా రంజాన్

ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు
మత పెద్దల ప్రసంగాలు విని ఆధ్యాత్మిక భావంతో పరవశం
పరస్పరం ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు



## హైదరాబాద్ నగరవాసులకు

# జీహెచ్‌ఎంసీ శుభవార్త

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను చెల్లింపుపై జీహెచ్ఎంసీ కొత్త స్కీం ప్రవేశపెట్టింది. ఆస్తిపన్ను చెల్లింపు దారుల ప్రయోజనం కోసం ఎర్లీ బర్డ్ స్కీంను బల్దియా ప్రవేశపెట్టింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం




## హెచ్ సీయూ భూముల వివాదంలో

# బిగ్ ట్విస్ట్

టీజీఐఐసీ ప్రకటనకు ఖండన ..



# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం నాడు నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.
బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది.

అరెంజ్ అలెర్ట్
నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.
గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

# సర్కారీ స్పెషాలిటీ

సనత్‌నగర్ టిమ్స్‌లో కార్డియాక్, కార్డియోథొరాసిక్, అల్వాల్ టిమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎల్బీనగర్ టిమ్స్‌ను న్యూరాలజీ, న్యూరోసైన్స్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న గాంధీ, ఉస్మానియాలను జనరల్ ఆస్పత్రులుగా కొనసాగించనున్నారు. ఆ రెండు ఆస్పత్రుల్లో ఉన్న కార్డియాక్, గ్యాస్ట్రో, న్యూరాలజీ విభాగాలను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు తరలించనున్నారు. ఆ మూడు.. మూడు రకాల స్పెషాలిటీలుగా మారబోతున్న నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ విభాగం వైద్యులను అక్కడికి పంపనున్నట్లు ఉన్నతా?ధికారులు తెలిపారు. అలాగే కుత్బుల్లాపూర్ వైద్య కళాశాలకు అనుబంధ ఆస్పత్రిగా అల్వాల్ టిమ్స్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి కొనసాగుతోంది. అల్వాల్ టిమ్స్ అందుబాటులోకి రాగానే కుత్బుల్లాపూర్ వైద్యకళాశాల బోధనాస్పత్రిగా మారనుంది. ఇక మహేశ్వరం వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రిగా ఎల్బీనగర్ టిమ్స్ కొనసాగనుంది. ప్రస్తుతం వనస్థలిపురం ప్రాంతీయ ఆస్పత్రినే దాని అనుబంధ ఆస్పత్రిగా చూపుతున్నారు. ఎల్బీనగర్ టిమ్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత దాన్నే మహేశ్వరం బోధనాస్పత్రిగా చూపనున్నారు. ఈ రెండు బోధనాస్పత్రులకు నర్సింగ్ సిబ్బంది కొరత ఉండదని, కొత్తగా నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉండబోదని వైద్యవిద్య అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే వీటికి అనుబంధంగా నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో చోట 60 సీట్లతో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఉంటుంది. దాంతో ఒక్కో బోధనాస్పత్రిలో 240 మంది నర్సులు అందుబాటులో ఉంటారని ఉన్నతా??ధికారులు వెల్లడించారు.

మానవ వనరులకు ప్రతిపాదనలు

మూడు టిమ్స్‌లను ఒక్కో దాంట్లో వెయ్యి పడకలతో నిర్మిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా వైద్య సేవలు అందించాల్సిన నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా స్పెషలిస్టు వైద్యులను నియమించుకోవాల్సివుంటుంది. ఆమేరకు ఒక్కోచోట అదనంగా ఎంతమంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది అవసరమవుతారో ఇప్పటికే వైద్యవిద్య సంచాలకులు లెక్కలు వేశారు. వారి నియామకానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటిని ఇటీవలే ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఆర్థిక శాఖ ఆమోదం తెలిపితే, ఆ వైద్య సిబ్బంది నియామక బాధ్యతను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు అప్పగించనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినమైన జూన్ 2 నాటికి సనత్ నగర్ టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యత్నిస్తోంది. ఈ మూడు టిమ్స్‌లను ఆర్‌అండ్‌బీ పర్యవేక్షణలో శరవేగంగా నిర్మిస్తున్నారు. సనత్‌నగర్ టిమ్స్‌ను మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్బీనగర్ టిమ్స్‌ను లార్సెన్ అండ్ టూబ్రో, అల్వాల్ టిమ్స్‌ను డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్టు సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యత్నిస్తోంది.

# ఘనంగా రంజాన్

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దల ప్రసంగాలు విని ఆధ్యాత్మిక భావంతో పరవశించిపోయారు. పరస్పరం ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుల, మతాతీలకు అతీతంగా బంధు మిత్రులను ఇళ్లకు ఆహ్వానించి విందు ఏర్పాటు చేశారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ వద్ద గల పురానీ (ఖదీమ్‌షాహి) ఈద్గాలో సయ్యద్ షా మొహమ్మద్ ఖాద్రి నమాజ్ చేయించి సందేశమిచ్చారు. చింతకుంట ఈద్గాలో మొహమ్మద్ ఖైరొద్దీన్ సందేశమివ్వగా ముఫ్తీ ఎత్తెమాదుల్ హక్ నమాజ్ చేయించారు. సాలెహ్‌నగర్ ఈద్గాలో ముఫ్తీ మహమ్మద్ ఘియాస్ మొహియొద్దీన్ సందేశమివ్వగా కరీంనగర్ సదర్ ఖాజీ మన్‌ఖబత్‌షాఖాన్ నమాజ్ చేయించారు. బైపాస్‌రోడ్‌లోని ఈద్గా అహ్మద్‌లో జమీయత్ ఐలే హదీస్ షహరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొహమ్మద్ యూసుఫ్ సందేశం ఇవ్వగా మొహమ్మద్ యూనుస్ మదనీ నమాజ్ చేయించారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ శుభాకాంక్షలు తెలిపారు. సీపి గౌస్ ఆలం పలు చోట్ల బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రార్థనల సమయం ముగిసేవరకు వాహనాలను దారి మళ్లించారు. పలు చోట్ల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ముస్లింల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి 'పొన్నం'...

నగరంలోని పలువురు ముస్లింల ఇళ్లకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్ళి శుభాకాంక్షలు తెలిపి విందులో పాల్గొన్నారు. సయ్యద్ షా ఖాజా మెహియొద్దీన్ ఖాద్రి నివాసంలో ఉత్సాహంగా గడిపారు. కుటుంబ సభ్యులకు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వక్ఫ బోర్డు చైర్మన్ ఎస్ఏ మౌసిన్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ అంటే అన్ని మతాల వారు కలిసి ఉండే నగరం అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సాలెహ్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించే విధంగా ప్రతీ ఒక్కరూ కలసి మెలసి జీవించాలని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు సుదగోని మాధవి కృష్ణగౌడ్, ఎదుళ్ల రాజశేఖర్, దిండిగాల మహేశ్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, బీఆర్ఎస్ మైనారిటీ శాఖ నగర అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, నాయకులు శ్రీనివాస్, నవాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

సాలెహ్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ సకల శుభాలు జరుగాలని ఆకాంక్షించారు.

## హెచ్ సీయూ భూముల వివాదంలో

# బిగ్ ట్విస్ట్

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
హెచ్ సీయూ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రకటన విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీజీఐఐసీకి కేటాయించిన స్థలం యాజమాన్యం, యూనివర్సిటీ భూముల హద్దుల నిర్ధారణ విషయంలో ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఖండించింది. 400 ఎకరాల భూమిని గుర్తించేందుకు యూనివర్సిటీ క్యాంపస్ లో రెవెన్యూ అధికారులు జూలై 2024లో ఎలాంటి సర్వే నిర్వహించలేదని తాజాగా హెచ్ సీయూ రిజిస్ట్రార్ ప్రెస్ నోట్ విడుదల చేశారు.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తమదేనని కోర్టులో సాధించిన విజయంతో ఆ భూములు ప్రభుత్వ పరం అయ్యాయని రాష్ట్ర సర్కార్ ఇవాళ ప్రకటనచేసింది. సర్వే నిర్వహణ విషయంలో టీజీ ఐసీసీ జోనల్ మేనేజర్ 2024 జులై 18న యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ కు %తీవస్త్రఅర్‌త్ఝుతీఏబశీశ్త్రఎ.ఝ.ఱఅ% కు మెయిల్ చేశారని, హెచ్ సీయూ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024 జూలై 19న యూనివర్సిటీ అధికారులు, యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే నిర్వహించి అదే రోజున హద్దులు నిర్ధారించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను తాజాగా హెచ్ సీయూ రిజిస్ట్రార్ తోసిపుచ్చారు.

ఇప్పటి వరకు కేవలం భూమి ప్రాథమిక పరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి సర్వే జరగలేదని తేల్చి చెప్పింది. ఇటీవల పత్రికల్లో వచ్చిన టీజీఐఐసీ ప్రకటనను కూడా యూనివర్సిటీ ఖండించింది. యూనివర్సిటీకి కేటాయించిన భూమి ఏదైనా బదిలీ జరగాలంటే అది యూనివర్సిటీ కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు భూములు బదలాయింపుపై ఎటువంటి నిర్ణయం యూనివర్సిటీ కార్యనిర్వాహక మండలి తీసుకోలేదని రిజిస్ట్రార్ తన ప్రకటనలో తెలిపారు.. . ఈ విషయంలో యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ స్టేక్ హెూల్డర్స్, మీడియా ప్రతినిధులు యూనివర్సిటీ ధృవీకరించని ఏ సమాచారన్ని వ్యాప్తి చేయండం, ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# రేపు బీసీల పోరుగర్జన

**ఢిల్లీకి అఖిలపక్ష నేతలు.. కాంగ్రెస్ తరపున హాజరు కానున్న మహేశ్‌గౌడ్, పొన్నం, సురేఖ**
**ధర్నాలో పాల్గొననున్న కనిమొళి, అసద్, మధుసూదనా చారి, శ్రీనివాసగౌడ్, డి.రాజా**
**ఇప్పటికే ఢిల్లీలో బీసీ సంఘాల నేతలు.. చర్లపల్లి నుంచి బయల్దేరిన ప్రత్యేక రైలు**

**హైదరాబాద్, మార్చి 31 (అక్షరం న్యూస్)**
స్థానిక ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న మహాధర్నాలో పాల్గొనేందుకు.. రాష్ట్రంలోని అఖిలపక్ష పార్టీల నేతలు ఢిల్లీ బాట పట్టారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు రావాలంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్, వామపక్షాలు, టీజేఎసతోపాటు బీజేపీ నేతలను బీసీ సంఘాల ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు ధర్నాలో పాల్గొనేందుకు అఖిల పక్ష పార్టీల నాయకులు ఢిల్లీకి వెళ్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతోపాటు బీసీ ఎంపీలు సురేశ్ షెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, వాకిటి శ్రీహరి, మకన్ సింగ్ రాజ్ ఠాకూర్, వీర్లపల్లి శంకరయ్య, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారు. వీరందరూ మంగళవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నారు. ఈ బృందం... బీసీ మహాధర్నాలో పాల్గొనడమే కాకుండా.. బుధ, గురు వారాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి బీసీ బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశంపై మద్దతు ఇవ్వాలని కోరనుంది.

ఈ విషయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సహకారాన్ని తీసుకోనుంది. మహాధర్నాలో ఆయన కూడా పాల్గొనేందుకు ఆస్కారం ఉందని బీసీ సంఘాల నేతలు చెబుతున్నారు. ఇక, బీఆర్ఎస నుంచి మధుసూధనాచారి, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ కూడా పాల్గొంటున్నారు. మరోవైపు.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్, సీపీఐ నుంచి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా, టీజేఎస్ అధినేత కోదండరాం ధర్నాకు హాజరు కానున్నారు. కాగా, రాజ్యాంగ సవరణ ద్వారా 50శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అన్న సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రంలో అధికార పార్టీగా ఉన్న డీఎంకే తరపున కనిమొళి మహా ధర్నాలో పాల్గొననున్నారు. మరోవైపు.. అసెంబ్లీలో బీసీ బిల్లులకు తెలంగాణ బీజేపీ మద్దతు ఇచ్చినా.. మహాధర్నాలో ఆ పార్టీ ప్రతినిధులు పాల్గొంటారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. వివిధ రాష్ట్రాలకు చెందిన బీసీ నేతలు సైతం ఈ ధర్నాలో పాల్గొని మద్దతు తెలపనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న జాజుల .. మంగళవారం వివిధ పార్టీలు, సంఘాల నేతలను కలిసి మహాధర్నాలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తున్నారు. ఇదిలా ఉంటే చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక రైలులో పెద్ద ఎత్తున బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బీసీ బిల్లులకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ఈ వేదిక ద్వారా బీసీ సంఘాల నేతలు ప్రకటించే అవకాశం ఉంది. కాగా, నియోజకవర్గ పునర్విభజనపై చైన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్.. బీసీ అంశంపైన నిర్వహించనున్న మహాధర్నాలో ఒకే వేదిక పంచుకోనున్నాయి.



# సన్‌రైజర్స్‌కు హెచ్‌సీఏ వేధింపులు

జారీ చేశారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

వాదం జరగడానికి కారణమిదేనా..

సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వైరం నెలకొన్న విషయం తెలిసిందే. ఫ్రీ పాసుల కోసం తమను వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. దీంతో హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధి లేఖ రాశారు. హెచ్‌సీయూ అధ్యక్షుడు జగన్మోహనరావు ఫ్రీ టికెట్స్ కోసం తమను వేధిస్తున్నారంటూ లేఖలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికే పదిశాతం టికెట్లు ఇస్తున్నామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. టికెట్ల కోసం బెదిరిస్తూ మ్యాచ్‌కు ముందు.. కార్పొరేట్ బాక్స్‌లకు తాళం వేశారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. ఐపీఎల్ కోసం స్టేడియం అద్దె మొత్తం చెల్లిస్తున్నా.. %ఎజూ% పెత్తనం చేయాలని చూస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అపెక్స్ కౌన్సిల్‌తో చర్చలకు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కోరింది. చర్చలు సఫలం కాకపోతే బీసీసీఐతో చర్చించి వేదికను మార్చుకుంటామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తేల్చిచెప్పింది.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ

కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన ఇంజనీర్లను సత్వరమే నియమించుకోవాలని యోచిస్తోంది. కాగా.. సీఎంను కలిసిన వాన్‌గార్డ్ ప్రతినిధుల బృందంలో ఆ సంస్థ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేశ్ నటరాజన్ ఉన్నారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభ అందుబాటులో ఉందని.. ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం కూడా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలు కూడా బాగున్నాయని సలీం రాంజీ ప్రశంసించారు.

ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. జీసీసీ ఏర్పాటు ద్వారా.. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించడంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లకు అవకాశాలు కల్పించే అవకాశం రావడం తమకు సంతోషంగా ఉందన్నారు.

ఆనందంగా ఉంది: రేవంత్‌రెడ్డి

వాన్‌గార్డ్ సంస్థ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. జీసీసీ ఏర్పాటుకు.. ప్రభుత్వం తరపున తగిన సహకారాన్ని అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడగింపు

ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు.దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యుఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు.గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్‌ఎంసీ శుభవార్త

ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉండనుంది. కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తిస్తుందని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించని విషయం తెలిసిందే. నేటితో 2024-25 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను ఓటీఎస్ స్కీం ముగియనుంది. ఆస్తి పన్ను వసూలుకు మరో ముందడుగుగా ఎర్లీ బర్డ్ స్కీంను జీహెచ్‌ఎంసీ ప్రవేశపెట్టింది.

## దైవదర్శనానికి వచ్చిన వివాహితపై గ్యాంగ్ రేప్

**నాగర్‌కర్నూలు జిల్లా ఊర్కొండపేటలోని**
**ఆలయానికి అర్ధరాత్రి బంధువుతో కలిసి వచ్చిన మహిళ**
**ఆమెపై ఆలయ తాత్కాలిక ఉద్యోగి కన్ను.. మిత్రులకు మెసేజ్**
**బంధువును చెట్టుకు కట్టేసి మహిళపై ఏడుగురి అత్యాచారం**
**అదుపులో నిందితులు.. బాధితురాలికి వైద్య పరీక్షలు**

నాగర్‌కర్నూల్/ఊర్కొండ, మార్చి 31 (అక్షరం న్యూస్):

తనపై గుర్తుతెలియని ఏడుగురు సామూహిక అత్యాచారం జరిపినట్లు ఓ వివాహిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. బా?ధితురాలి ఫిర్యాదు ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితకు ముగ్గురు పిల్లలు. భర్తతో విభేదాల కారణంగా కొన్నాళ్లుగా అతడికి దూరంగా ఉంటోంది. శనివారం రాత్రి 11 గంటలకు తన బంధువుతో కలిసి నాగర్‌కర్నూలు జిల్లా ఊర్కొండపేట మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయ దర్శనానికి వచ్చింది. ఇద్దరూ స్వామివారిని దర్శించుకొని సమీపంలోని ఓ చెట్టు కింద కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఆ ఆలయ తాత్కాలిక ఉద్యోగి వీరిని చూసి.. తన స్నేహితులకు సమాచారమిచ్చాడు. కొద్దిసేపటికి ఓ ఆరుగురు అక్కడికొచ్చారు. ఆ ఉద్యోగి సహా ఏడుగురు మద్యం మత్తులో ఆ యువతి, ఆమెతో పాటు వచ్చిన బంధువుతో గొడవపడ్డారు. అనంత రం వివాహితతో వచ్చిన వ్యక్తిని చెట్టుకు కట్టేసి.. ఆమెను పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారం జరిపారు. బాధితురాలు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఘటనా స్థలాన్ని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పరిశీలించారు. నిందితులను ఊర్కొండపేటకు చెందిన మహేశ్ గౌడ్, మార్పాకుల ఆంజనేయులుగౌడ్, మట్ట ఆంజనేయులు గౌడ్, సాదిక్ బాబా, కౌకుంట్ల హరీశ్‌గౌడ్, వాగుల్దాస్ మణికంఠ గౌడ్, ఎల్లికట్టకు చెందిన కార్తీక్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు సమాచారం. మరో ఇద్దరు కూడా వీరికి సహకరించినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరి ఆచూకీ కూడా తెలుసుకుంటామని పోలీసులు తెలిపారు.

# పరువు కాదు..కుట్రపూరిత హత్య.

**సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి.**
**కేసు విచారణకి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి.**
**మృతుని కుటుంబానికి రూ. కోటి ఎక్స్ గ్రేషియో చెల్లించాలి.**
**పౌరహక్కుల, ప్రజా సంఘాల డిమాండ్**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 31 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో మార్చి 27 న ప్రేమ పేరుతో హత్య కాబడ్డ పూరెళ్ళ సాయి కుమార్ ది పరువు హత్య కాదని, కుట్రపూరితంగా చేసిన హత్యేనని పౌరహక్కుల, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు అన్నారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ముప్పిరితోట గౌడ కులంకు చెందిన పూరెళ్ల పరుశరాములు-జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని, అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత-సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని నిజనిర్ధారణ తేలిందని వివరించారు. ఈ ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాల సభ్యులకు, గ్రామస్తులకు ముందే తెలుసున్నారు.అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసుకుందాం అని అనుకుంటున్న క్రమంలో ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య, అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోద్భలంతో హత్యకు కుట్రాపన్నారని పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని తమ విచారణలో తేలిందన్నారు. గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగినా పోలీసులు స్పందించలేదని, హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదన్నారు. ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య - సమత, మేనమామ సిద్ద సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్ లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య, హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు. సమాజంలో ప్రేమ, కులం, మతం పేరుతో జరిగే పరువు హత్యలు, దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, యువత, విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రజలు, ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతి పక్ష పార్టీలు ఈ ఘటనలకు భాద్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరితోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్, ఎన్. సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 31 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం రోజున ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు...



## ప్రమాదాలకు నిలయంగా మారిన జి యం ఆఫీస్ టర్నింగ్ రోడ్డు.

**గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి.**
**సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న భారీ వాహనాలు పడిపోతూప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న హెచ్ కె ఆర్ కంపెనీ అధికారులకు గాని స్థానిక ప్రజాప్రతినిధులకు గానీ చీమకుట్టినట్లైనా లేకపోవడం గర్హనీయమని సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ ఆరోపించారు. ఆదివారం రాత్రి టర్నింగ్ వద్ద బూడిద ట్యాంకర్ పడిపోయి రాకపోకలకు అంతరాయం కలిగినసంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. స్థానిక గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు అవసరం ఉన్నచోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఐ గత అనేక సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్య ప్రజా ప్రతినిధులతో పాటు మున్సిపల్ అధికారులు, హెచ్ కె ఆర్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు సోమవారం జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రమాదానికి గురైన బూడిద ట్యాంకర్ ను అలాగే రోడ్డునుసిపిఐ నాయకులు సందర్శించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ జిల్లా పూర్వ కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ తో కలిసి కనకరాజ్ మాట్లాడుతూబసంత్ నగర్ వద్ద టోల్ గేట్ ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా గంగానగర్ నుండి రామగుండం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలా నిర్మాణాన్ని చేపట్టాలని లేనియెడల టోల్ గేట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టోల్ గేట్ వసూళ్లను నిలిపి వేసే వరకు పోరాడుదాం అని ఆయన హెచ్చరించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యురాలు మడికొండ ఓదమ్మనగర కార్యవర్గ సభ్యులు టి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్







జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్ 31: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్





రంజాన్ పర్వదినం సందర్భంగా గోదావరిఖనిలో సోమవారం శారదా నగర్, రామగుండం, ఎన్ టి పి సి, ఫోరిక్లయిన్ ఈద్గాల వద్ద సోమవారం వేరు వేరుగా నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు.రామగుండం నియోజకవర్గం లో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ నుల అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు, షాదీ ఖానా కు 2కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని అన్నారు..రాజీవ్ యువ వికాస పథకం కు అర్హులైన ప్రతి ఒక్కరు అప్లికేషన్ చేసుకోవాలని కోరారు...రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో...మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 31 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఉదయం ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేశారు అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పవిత్ర పార్ధనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, ముస్లిం మైనార్టీ సంఘ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్, ఆశాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన




**పెద్దపల్లి టౌన్ మార్చి 31 అక్షరం న్యూస్**

రంజాన్ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని చందపల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల వక్ఫ్‌బోర్డు చట్టాన్ని తీసుకురావడంతో దానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు వక్ఫ్‌బోర్డు చట్టం తీసుకురావడం ద్వారా వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందని వారు నిరసన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా బయట ప్లకార్డులు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు

## అఖిల గాండ్ల తిలకుల సంఘం కులస్తుల వివాహ పరిచయ వేదిక



**పెద్దపల్లి టౌన్ మార్చి 31 అక్షరం న్యూస్**

హైదారాబాద్ లో గాండ్ల తిలకుల వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్టు పరిచయ వేదిక కన్వీనర్ డాక్టర్ లెక్కల నగేష్ తెలిపారు రాష్ట్రంలోని గాండ్ల కుల బంధువులు ప్రతి ఒక్కరు ఈ ఒక్క సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం గాండ్ల తెలికుల దేవ తిలకుల యువజన సంక్షేమ సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పరిచయ వేదిక కార్యక్రమాన్ని బాధ్యతగా ప్రతి ఒక్కరు ప్రతి పల్లెకు ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో
అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం నాయకులు వెన్నంపల్లి లక్ష్మి పోతునూరి స్వప్న నూనె ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్క%శీ% మారుతి రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు బొల్లం ఉమాశంకర్ సీనియర్ పాత్రికేయులు వెన్నంపల్లి శ్రీనివాస్ నర్మెట శేఖర్ గానుగ వేదిక నాయకులు బొల్లం అనిల్ వెన్నంపల్లి శరత్ వెన్నంపల్లి మల్లన్న వెన్నంపల్లి శశిధర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్‌లో పదవి విరమణ సన్మానం

**పెద్దపల్లి రూరల్ మార్చి 31 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాఘవపురం ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య విస్తరణ అధికారిగా గత 3 సంవత్సరాలనుండి అంకిత భావంతో విస్తృత సేవలంధించి పదవి విరమణ పొందుచున్న ముద్దం సాంబయ్య ను గురువారం రోజున ప్రాథమిక ఆరోగ్య కంద్రం వైద్యధికరిని డాక్టర్ మమత అధ్యక్షతన రాఘవాపూర్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ అన్నప్రాసన్న కుమారి పాల్గొని సాంబయ్య విశిష్ట సేవలను కొనియాడారు. అనుభవమున్నా అధికారులను చూసి మిగతా సిబ్బంది చాలా నేర్చుకోవాలన్నారు,ఈ కార్యక్రమం లోజిల్లా యం సి హెచ్. ప్రోగ్రాం అధికారిని డాక్టర్. శ్రీవాణి జిల్లా మలేరియా అధికారి డాక్టర్, శ్రీరాములు , జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజమొగిలి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎప్పుడు అండదండగా ఉంటుంది

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరంన్యూస్) మార్చి 31 :**
కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు ఎల్లవేళలా అండ గా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ నాయకులు, ఏక్ మినార్ మజీద్ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ షరీఫ్ ఆహ్వాన%శీ% మేరకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎంపీ జమాల్ షరీఫ్ స్వగృహానికి విచ్చేసి, జనగామ పట్టణ ప్రజలతోపాటు తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి ఎంపీ తన స్వగృహానికి రావడం అభినందనీయం అన్నారు, కిరణ్ కుమార్ రెడ్డి కుల మతాలకు, ధనికా పేద భేదం లేకుండా అందరిలో ఒకడిగా కలిసిపోతారని ఎంపీ రావడం చాలా సంతోషదాయకర మని తెలిపారు. అనంతరం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా జమాల్ షరీఫ్ తనను ఆహ్వానించారని, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఆయన క్రమశిక్షణ,
సేవా భావాన్ని గుర్తించి జమాల్ షరీఫ్ స్వగృహానికి వచ్చానన్నారు, ఈ బంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. భువనగిరి పార్లమెంట్ లో భాగంగా జనగామ నియోజకవర్గం భాగమని , జనగామ అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని . జనగామ ముస్లిం మైనార్టీ సోదరులు ఎల్లవేళలా తన వద్దకు రావచ్చని ఏ సమస్య ఉన్నా, పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండీ రాఫెల్ మెటీన్,ఎండీ అబ్దుల్ మన్నాను రజి, ముజ్జు, గాలిబ్, అన్వార్, బాబా, మియాన్ భాయ్, ఇర్షాద్, అజీమ్, సల్మాన్, ఇనాయత్, ముబీనా, సమాద్, బాబు,



జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి . పండరీ చేతన్ నితిన్, సిఐ దామోదర్ రెడ్డి, జనగామ జమతుల్ ఉమ్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్ హఫీజ్, ఇద్రిస్, సలామ్, తహసీన్,, కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రెటరీ కంచరాములు, డాక్టర్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఆక్వా ఫ్రెష్ అన్వర్, బాబా, అన్వర్, అలీముద్దీన్, అభి గౌడ్ తదితరులు పాల్గొనగా ముస్లిం మత పెద్దలు, ఇమాములు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని సందర్భంగా సన్మానించారు.

# హిమగిరినగర్ కాలనీ ట్రినిటీ రెసిడెన్సీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కోరిన కాలనీవాసులు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 31/అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 13 వ వార్డులో ప్రజలు నీటి సమస్యలు ఎదురవుతున్నాయని కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీ ట్రినిటీ రిసిడెన్సీ అపార్ట్‌మెంట్ వాసులు తమ నీటి సమస్యలను తీర్చాలని మని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు స్పందించిన రాజేందర్ రెడ్డి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# జ్యోతిరావుపూలే ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 31/అక్షరం న్యూస్ :**
మహనీయుల ఆశయాలను స్మరించడమే కాకుండా వాటి సాధన కోసం ప్రతి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మహనీయుడు మహాత్మజ్యోతి రావు పూలే ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని సోమవారం రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. మహనీయుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యతోనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని బలంగా నమ్మి అనుసరించిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కె కృష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్, కొండల్ ముదిరాజ్, కాశీగారి యాదగిరి, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ, కొంపల్లి జగదీష్, వేముల రమేష్, కె హరికిషన్ జి, కె కిరణ్ చారి, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిలు మామిళ్ళ మహేష్, దయానంద్, రాసారీ ప్రశాంత్ గౌడ్, యం జి విజయ్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు, సలహాదారులు కాసోజు మల్లేష్ చారి, సంబారపు వెంకటేష్ నేత, రాధా కిషన్, నారాయణ, సురేష్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### -ఆ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 31/అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని డివిజన్ నూతన అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు. సోమవారం డివిజన్ నూతన అధ్యక్షునిగా ఎస్.వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో ఎంతగానో కృషి చేసిందని గుర్తు చేశారు. తిరిగి బీఆర్ ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎంగా కేసీఆర్ ఉంటేనే అన్ని రంగాల ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోనూ కార్తీక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, కోలన్ సుభాష్ రెడ్డి, అంకేం రఘు యాదవ్, నోముల రాము యాదవ్, కె. జగదీశ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేడ్కర్ ల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## -మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామిగౌడ్

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 31/అక్షరం న్యూస్ :**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ తొలి శాసనమండలి చైర్మెన్ కనకమామిడి స్వామి గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు గోకరి అర్జున్ గౌడ్, ఉద్యోగ సంఘాల సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ లు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్, అంబేడ్కర్ ల జయంతి ఉత్సవాలకు ఉత్సవాల కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగాలారం శ్రీనివాస్, మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్, గోల్కొండ రాజ్ కుమార్, పంబాల రాజు, మంత్రి చంద్ర



శేఖర్, గడ్డం సామెల్, ఎడ్లకాడి చంద్ర శేఖర్, బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్దన్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న తల్లాడ జర్నలిస్టులు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/31 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలలో సోమవారం రంజాన్ నెలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తల్లాడ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు సీనియర్ జర్నలిస్ట్ ఎండి ముస్తఫా, షేక్ యూసుఫ్, జర్నలిస్ట్ షేక్ మెహరాజ్ (రోబో) వారి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన ప్రేమ విందు ఇంట్లో జరిగిన వేడుకలకు జర్నలిస్టులుహాజరయ్యారు. ఈ సందర్భంగా సేమ్యాలు సేవించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు, మోదుగు జయరాజు, నాగబాబు, ఇజ్రాయిల్, బోనాటి శ్రీను,, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

### ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -31(అక్షరం న్యూస్ )**
ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు సోమవారం రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో మండల వ్యాప్తంగా ముస్లిం లు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబస భ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారుఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం లు పాల్గొన్నారు



# ఘనంగా రంజాన్ వేడుకలు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 31/అక్షరం న్యూస్ :**
రంజాన్ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు రంజాన్ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించుకునేందుకు మజీద్ లో ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. ముస్లిం సోదరులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు, పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ బషీర్, ఇమామ్, రహీం, నూర్ ఫయాజ్, మక్బూల్, ఉస్మాన్, జాని, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# హత్య యత్నమా....! లేక ఆత్మహత్యయత్నమా...!

**కరీంనగర్ /చిగురుమామిడి/మార్చ్ 31 (అక్షరం న్యూస్)**
చిగురుమామిడి మండలం లోని గునుకుల పల్లె గ్రామంలో బరిగెల శ్రీనివాస్ పై కత్తిపోటు తో మండల వ్యాప్తంగా కలకలం రేపింది. అదే గ్రామానికి చెందిన గునుకుల హరికృష్ణ రెడ్డి అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడని బాధితుడు తెలుపుతూ సహకార సంఘం పెట్రోల్ పంపు ఆవరణంలో పడిపోయాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గునుకుల పల్లి శివారులో శ్రీనివాస్ వ్యవసాయ భూమి వద్ద ఉండగా,పాత కక్షలు మనస్సులో పెట్టుకుని హరికృష్ణ రెడ్డి అనే వ్యక్తి దాడి చేసినట్లు గాయపడిన శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హరికృష్ణ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

# గ్రూప్ వన్ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన ..తల్లాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/ 31 (అక్షరంన్యూస్)**
తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది.
ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితాను తల్లాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు దారా శ్రీనివాసరావు వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుంచి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించింది.
ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.



### గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన
## నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 31 (అక్షరం న్యూస్)**
తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుంచి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు.

### రఘునాథపల్లి మండలంలో
## ఘనంగా రంజాన్ వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 31:**
మండలంలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రంజాన్ పర్వదినసందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని కిలాశాపురం, పతేశాపురం కంచనపల్లి పలు గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో కూడిన నవాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు అలాయ్.. బలాయ్ తీసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అంతకుముందు మదీనా మజీద్ ఇమామ్ నూరి రిజ్వాన్ అహ్మద్ ఖురాన్ సూక్తులను వినిపించారు, కార్యక్రమంలో మదీనా మజీద్ చైర్మన్ మహ్మద్ యూసఫ్, ఎండి. బాషమియా, బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, దస్తగిరి, నవాబ్ ఇ బ్రహీం పాష, జహంగీర్, అఫ్జల్, సాదిక్ ఆలీ, సర్వర్ మియా, యూసప్, హజ్మత్ తదితరులు పాల్గొన్నారు. రంజాన్ సందర్శంగా మండల కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, స్థానిక ఎస్సై నరేష్ యాదవ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు

## ఆపదలో ఉన్న వారికి అండగా బోడెపుడి ట్రస్ట్..

### మానవత్వం చాటుకున్న బోడేపూడి రాజా...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలోని 19 డివిజన్ సంబాని నగర్ కు చెందిన ఎస్కే. అన్వర్ ఆటో నడుపుతు సహాజీవనం సాగిస్తూ కుటుంబన్ని పోషిస్తున్నాడు ఇటీవల కాలంలో బ్రెయిన్ సర్జరీ జరగడ%శీ%తో ఇంటి వద్దనే ఉంటున్నా పాషా కుటుంబన్ని బోడెపూడి ట్రస్ట్ చైర్మన్ రాజా పరామర్శించి,నిత్యఅవసర సరుకులు, ఆర్థిక సహాయం చేసారు, ఈ సందర్భంగా వారు భవిష్యత్ లొ ఏ అపదా వచ్చిన ఆకుటుంబన్ని ఆదుకుంటామని కుటుంబనికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 19డివిజన్ టీం తుమ్మల అభిమానులు మునగాల బాలు, ఆర్కే, వెంకటేష్, శ్రీను, ఉదయ్, లోకేష్, నర్సింహారావు, రాజేష్, సంతోష్, లు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాహుల్ ను సన్మానించిన తల్లాడ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 31 (అక్షరంన్యూస్)**
తల్లాడకు చెందిన చింతా రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడి చదివి గ్రూప్ 1 ఉద్యోగం సాధించాడు. సోమవారం ఆ కొలువు సాధించిన యువకుడు రాహుల్ ను తల్లాడ మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మల్టీ జోన్ లో 115వ ర్యాంకు, రాష్ట్రవ్యాప్తంగా 232వ ర్యాంకు రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పి ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, వేమీరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రి నరసింహారావు, నున్నా శ్రీనివాసరావు, తవిడిశెట్టి యుగంధర్, రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఎండీ బహుదూర్, తదితరులు ఉన్నారు.

# వైరాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు...





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, పెరుగు ప్రసాద్ ,పలువురు రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

# స్వాతంత్ర సమరయోధురాలు..

### పల్లె బోయిన పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న...
### మల్లిబాబుయాదవ్, చిలకల వెంకట నరసయ్య



**.ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిద%శీ%పాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం గారి మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు

### గ్రూపు 1 ఉద్యోగం సాధించిన
## గోపిశెట్టి సుస్మితకు అభినందనల వెల్లువ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 31 (అక్షరంన్యూస్)**
గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన గోపిశెట్టి సుస్మి తాను పలువురు నాయకులు, ప్రజా ప్రతిని ధులు, వ్యాపారవేత్తలు అభినందిస్తున్నారు. సుస్మిత ఇంటికెళ్లి ఆమెకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ పట్టణానికి చెందిన సుస్మితకు మంచి ఉద్యోగం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి, పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పట్టణానికి చెందిన నాయకులు రామ్ రెడ్డి, వేమీ శెట్టి నాగన్న, దుండేటి కేశవరెడ్డి, సరికొండ అప్పలరాజు, దగ్గుల నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## రామగుండం ఎన్టిపిసి ప్లాంట్ లో నాగుపాము



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి విద్యుత్తు ప్లాంట్ ఐదవ యూనిట్ మిల్లు ఏరియాలో సోమవారం పతాత్తుగా నాగుపాము కార్మికులకు కనిపించడంతో భయకంపితులయ్యారు. వెంటనే అక్కడే విధులు నిర్వహిస్తున్న కార్మికులు సూపర్వైజర్ కృష్ణమూర్తికి తెలపడంతో సూపర్వైజర్ షిఫ్ట్ ఇంచార్జ్ అధికారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు స్నేక్ క్యాచర్ షఫీ కి కాల్ చేయగా స్నేక్ క్యాచర్ పామును పట్టుకున్నారు. దీంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. గత కొద్ది రోజులుగా ఎన్టిపిసి ప్లాంట్ లో పాముల బెడద ఎక్కువగా ఉంది. సేఫ్టీ అధికారులు వెంటనే నిఘా పెంచాలని కార్మికుల కోరుతున్నారు

# అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చూసుకుంటా..

### రామగుండంలో సుందరంగా తీర్చిదిద్దండి.. రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని శాసన సభ్యులు ఎం ఎస్, రాజ్ ఠాకూర్ సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , మున్సిపల్ అధికారులను కోరారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీతో కలిసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని అన్నారు. వేసవి కాలంలో కాలనీలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం నగరంలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , రోడ్లు నిర్మించడానికి డి పి ఆర్ తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రామగుండం పట్టణంలో రూ 200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఫ్లై ఓవర్ , డబల్ రోడ్డు తో ఆ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడా త్వరలో పూర్తి కానున్న%శీ%దున ఇరువైపులా లాండ్ స్కేపి%శీ%గ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. 2 ఎ మోరీ , 5 ఇంక్ లైన్ మోరీ లను కలుపుతూ రోడ్డు నిర్మించాలని అన్నారు . ఈ రెండు వంతెనల వద్ద వర్షా కాలంలో నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయం లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి , 15 వ ఆర్థిక సంఘం నిధులు , అమృత్ తదితర పథకాలతో ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఆర్ ఎఫ్ సి ఎల్ డి జి ఎం రమేష్ ఠాకూర్ , సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి , సింగరేణి ఎస్ ఇ ( సివిల్) వర ప్రసాద్ , సీనియర్ ఇ ఓ లలిత , సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి , ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్య నారాయణ , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , వివిధ విభాగాల అధికారులు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర. ..

**రైతు ఆత్మహత్యలు నివారణ కై కౌలు రైతులకు భరోసా కల్పించాలి..**
**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 31 (అక్షరంన్యూస్)**

వైరా:- భారత దేశం పూర్తి వ్యవసాయక దేశం . ఈ రంగం లో నేటికీ నూటికి 50 మంది పని చేస్తున్నారు. ప్రధాన ఆర్థిక వనరులు కూడా ఈ రంగం నుండే లభించటం దేశీయ వ్యవసాయం యొక్క గొప్పతనమని ఖమ్మం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండలం లోని విప్పలమడక గ్రామం లో ఆదివారం రాత్రి ఉగాది పర్వదినాన సి పి ఎం గ్రామ శాఖ ఆద్వర్యం లో ప్రారంభమైన స్టడీ సర్కిల్ లో రాంబాబు పాల్గొని వ్యవసాయ సంక్షోభం కారణాలు అనే అంశం బోధించారు. భారతీయ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టే పెద్ద కుట్ర కు పాలకులు తెర లేపారని అన్నారు. అందుకు కారణం ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వమని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వనరులు సగానికి పైగా వ్యవసాయం పైనే వస్తున్నాయని, ఈ రోగం లో కూడా జొరబడి సంపదను కొల్ల గొట్టే ప్రయత్నానికి ఒడికట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు ప్రపంచం లో ఏ దేశం లో జరగనంత గొప్ప రైతాంగ ఉద్యమం దేశ రాజధానిలో 13 నెలల పాటు జరిగింది. 750 రైతులు ఎండా,వాన,చలి,కరోనా ల కారణంగా మరణించినా ఉద్యమం వెనకడుగు వేయలేదని,అందుకే ప్రధాని మోడీ దేశ ప్రజల కు క్షమాపణలు చెప్పి మూడు రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకొన్నట్లు ప్రకటించినా ,ప్రభుత్వం దొడ్డి దారిన వాటిని అమలు చేయాలని చూస్తుందని అన్నారు. భూమి కోసం దేశ స్వాతంత్ర్యం రాక ముందు నుండే సాగుతున్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన పోరాటాలు తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, తెభాగా ఉద్యమం ఉన్నప్రా వాయలార్ , తదితర పోరాటాలు గణతికెక్కినవని అన్నారు. నేటి ప్రభుత్వాలకు నిర్దిష్టమైన వ్యవసాయ ప్రణాళిక లేదన్నారు. స్వామినాథన్ కమీషన్ ను అమలు జరుపుతామని నమ్మించి గద్దెనెక్కి ఒక్క అంశం లో కూడా అటు వైపు అడుగు వేయలేదని అన్నారు. దేశం లో నేటికీ 50 శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి వారు మాత్రమే జీవించటం కాక కోట్లాది మందికి అన్నం పెడుతున్న ఈ రంగాన్ని కార్పొరేట్ సంస్థల కు అప్పగించే కుట్రలో భాగమే గిట్టుబాటు ధరలు ప్రకటించక పోవటం అన్నారు. వ్యవసాయం లో నష్టాలు వచ్చేలా చేసి ,వ్యవసాయానికి దూరం చేయటం,తద్వారా రైతులే స్వయంగా కార్పొరేట్ సంస్థల ను పిలిచి భూములను అప్పగించేంత నికృష్ట చర్యలు అమలు చేస్తుందని అన్నారు. మహత్తర రైతాంగ ఉద్యమాల నిర్వహణ ద్వారా ,వ్యవసాయ రంగం నుండి ఎదిగిన నాయకులను చట్ట సభలకు పంపటం ద్వారా మాత్రమే ఈ రంగాన్ని నిలబెట్టుకో గలమని అన్నారు. దీంట్లో భూములున్న రైతులే కాక, కౌలు రైతులు కూడా నష్ట పోతారని,వారివెంట ఉండే వ్యవసాయ కూలీలు నష్టపోతారని అన్నారు. రైతులు,వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగానికి బండి ఇరుసు లాంటి వారని ,రెండూ సమాన పాత్ర పోషిస్తేనే వ్యవసాయం అనే బండి నడుస్తుందని అన్నారు. రైతు ఆత్మహత్యలు నివారణ కై కౌలు రైతుల కు భరోసా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సి పి ఎంమండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు , గ్రామ మాజీ సర్పంచ్ లు సి పి ఎం సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య,కొలికొండ వీరభద్రం, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరాబంధి సొసైటీ డైరెక్టర్ దేవభక్తిని అర్జునరావు, సి పి ఎం శాఖ కార్యదర్శి గరిడే పల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి, మోతిపల్లి రామారావు కొల్లా వెంకటేశ్వర్లు,ఇనపనూరి శ్రీను, కౌలు రైతులు కంచి దేవిడ్,బూరుగు పుల్లయ్య మహిళా సభ్యులు ముత్తమాల జ్యోత్స్న, మార్కమ్ కళావతి,బూరుగు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ బ్రిడ్జి గుండా వెళ్లే దారిని పునరుద్ధరించాలి

### ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్) మార్చి 31:**

రఘునాథపల్లి రైల్వే స్టేషన్ వెనుక గల కాలనీలకు వెళ్లేందుకు రైల్వే అండర్ బ్రిడ్జి
వెళ్లే దారిని రైల్వే అధికారులు మార్చి 28(శనివారం) ఆకస్మికంగా మూసి వేసిన విషయం విదితమే. దారి మూసివేత విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు వరంగల్ ఎంపి కడియం కావ్య దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనుక గల కాలనీ వాసులతో పాటు ఈ దారి గుండా అనునిత్యం ప్రయాణించే మండలంలోని కంచనపల్లి, ఎల్లారెడ్డిగూడెం, బాంజీపేట, శ్రీమన్నారయణపురం గ్రామాలకు చెందిన ప్రజలు హన్మకొండలోని కడియం శ్రీహరి, కావ్య ఇం టికి సోమవారం వెళ్లారు. ఎంపి కడియం కావ్య అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి ముందుగా స్త్రీ పుష్పగుచ్ఛం అందించి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మూసివేసిన రైల్వే అండర్ బ్రిడ్జి గుండా వెళ్లే దారిని పునరుద్ధరించి 'దారి' కష్టాలను తీర్చాలని వినతి పత్రం సమర్పించారు. గత 50 సంవత్సరాల నుండి రైల్వేరైల్వే అండర్ బ్రిడ్జి గుండా దారి ఉందని, ఈ దారి గుండానే విద్యార్థులు పాఠశాలలకు, ఆపద సమయంలో ఆస్పత్రికి, బస్ స్టేషన్కు వెళ్లే వారని, మండల కేంద్రంలోని కంచనపల్లి రైల్వే గేటు ద్వారా వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి ఉందని, రైలే క్వార్టర్స్ ముందు నుండి కాకుండ దుర్గమ్మ గుడి ముందు నుండి ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, అత్యవసర పరిస్థిత లలో అంబులెన్సు వెళ్లేటట్లు మూసివేసిన దారిని పునరుద్ధరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరా పేర్నె రవి, అన్నపురెడ్డి రంజిత్, పల్లపు మురళి, నరిసింహ, ఎల్లేష్, రాజశేఖర్, వరదాడి సహదేవ్, నూనె ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## దగ్గుల శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన...

## సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

### తల్లాడలో వైభవంగా జరిగిన శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన వేడుక...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 31 (అక్షరం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి తనయుడు పుల్లారెడ్డి-సౌమ్య దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన వేడుక సోమవారం వారి స్వగృహంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు హాజరై చిరంజీవి దగ్గుల శ్రీకర్ రెడ్డి ని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు ..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి, పెనుబల్లి మండలబి ఆర్ ఎస్ ఆర్ అధ్యక్షులు కనగాల వెంకట్రారు, దగ్గులశ్రీనివాస్ రెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దగ్గిదేవర యుధిస్టర్, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జివిఆర్, దగ్గుల వెంకటరెడ్డి,మారెళ్ళ దేవేందర్, పార్టీ తల్లాడ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు..

## ఖురాన్ మార్గం మానవ జీవితానికి ఆదర్శం...

### ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం :ముస్లిం సోదరులు సుమారు నెలరోజులపాటు ఉపవాస దినాలు ఆచరించి వారి ఆచారం ప్రకారం నెలవంక కనిపించిన రోజున రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు ఉదయాన్నే ఈద్గా దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం రంజాన్ పండుగను బంధుమిత్రులతో జరుపుకున్నారు మండల పరిధిలోని జింకలగూడెం కొక్కిరేణి పిండిప్రోలు తిరుమలాయపాలెం సుబ్లేడు హైదర్ సాయి పేట పాతర్లపాడు బీరోలు దమ్మాయిగూడెం పైనంపల్లి సోలిపురం కాకరవాయి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. జింకలగూడెంలోని ఈద్గా దగ్గర ముస్లిం మతపెద్ద మొయిల్ సాబ్ మౌలానా పవిత్ర కురాన్ ను బోధించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ చెప్పుకొని సంతోష్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు డీలర్ సయ్యద్ మదర్ సాహెబ్, గ్రేటర్ హైదరాబాద్ ఇన్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం ప్రజలకు ఎంతో పవిత్రమైన పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటామని



కుటుంబమంతా ప్రజలంతా క్షేమంగా ఉండాలని కురాన్ బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటారని ఆయన తెలిపారు. ఖురాన్ తత్వం సాటి మనిషికి సహాయం ఆపదలో ఉన్న వ్యక్తికి తోడ్పాటు ఏ ఒక్క ప్రాణికి హాని చేయకుండా జీవితాన్ని ఖురాన్ మార్గం ఆచరించడం ప్రతి ఒక్కరు అలమరుచుకోవాలని ముస్లిం ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఇన్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, షేక్ మోహిన్, సయ్యద్ మల్సూర్, ఎండి సైదా, సయ్యద్ కరీం, షేక్ కరీం, షేక్ నజీర్, యాసిన్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బత్తుల....



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక , మార్చ్ 31(అక్షరం న్యూస్):**

రంజాన్ పండుగను పురస్కరించుకొని పినపాక మండలం తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి ముస్లిం సోదరీ సోదరీమణులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం ఉపవాసం సహనం, దయ, సేవా భావం వంటి మహెూన్నతమైన విలువలకు ప్రతీక రంజాన్ మత సామ్రాస్యాన్ని ప్రోత్సహిస్తూ శాంతి, స్వాబ్రత్వత్వ్యం ఐక్యత అనే సందేశాన్ని వివరించాలన్నారు ఒక నెలపాటు ఉపవాసం పాటిస్తూ ఆ భగవంతుని సంకల్పాన్ని పాటించడం ఇతరుల కష్టాలను అర్థం చేసుకోవడం పేదవారిని ఆదుకోవడం వంటి ఆధ్యాత్మిక స్ఫూర్తిని మానవాళికి తెలియజేస్తూ మానవత విలువలను ప్రతిబింబించే పవిత్రమైన రంజాన్ సందర్భంగా మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టిపిసి లో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఒకరినొకరు సోదర భావంతో కలుసుకొని పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు, సోమవారం ఉదయం ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ కాలనీలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా నివాసానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేరుకొని బాబర్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వి వెంకట స్వామికి బాబర్ సలీం బాషా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూమల చందర్ రాచకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎన్టిపిసి ఏరియాలో కాలనీలలో ముస్లిం సోదరులు కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు రంజాన్ పండుగ సందర్భంగా ఎన్ టి పి సి ఏరియాలో ముస్లింలు ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్న అనంతరం ఒకరిని ఒకరు సోదర భావంతో అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## సంబరాలకు సన్నద్ధం కావాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి గౌడ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి31::**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణీ చేసే ప్రక్రియ లను సీఎం రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది నుంచి ప్రారంభిం చారని, మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకోని మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ దుకాణాల ముందు సంబరాలు నిర్వహించడానికి గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## గోదావరిఖనిలో ఘనంగా వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - ఆశ్రమాల్లో అన్నదానాలు - విద్యార్థికి కాలేజీ ఫీజు రూ.30 వేలు

### - క్యాన్సర్ పేషెంట్ కు రూ.7 వేలు

**జ్యోతి నగర్ ఎన్ టిపిసి మార్చి 31**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రామగుండం నియోజకవర్గం పరిధిలో ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రామగుండంలోని తబిత ఆశ్రమంలో, స్థానిక 5 ఇంక్లైన్ లోని అమ్మపరివార్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు అబ్బోజు రాంబాబు కుమారునికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కాలేజీ ఫీజు రూ.30 వేలను, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్బోజు శ్రీరామ్ కి వ్యాల హరీష్ రెడ్డి తల్లిదండ్రులు వాళ్ళ అనసూయ, రాంరెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే స్థానిక తిలక్ నగర్ కు చెందిన క్యాన్సర్ పేషెంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70 వేలను అందించారు. అంతే కాకుండా స్థానిక రెండవ డివిజన్ పరిధిలో నివాసముండే, మానసిక పరిస్థితి సరిగా లేని యువకుని కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా అబ్బోజు శ్రీరామ్ మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం కాలేజీ ఫీజు రూ.30 వేలతో వ్యాల్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా తన చదువును కొనసాగిస్తున్నానని, ఈ సంవత్సరం కూడా ఆయన జన్మదినం సందర్భంగా ఆ మొత్తాన్ని అందించారని, అదేవిధంగా హరీష్ రెడ్డికి, అలాగే వారి తల్లిదండ్రులకు, రామగుండం వీహెచ్ఆర్ టీంకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో తప్పకుండా మంచి ఉద్యోగం సాధించి హరీష్ రెడ్డికి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ కు మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పలు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి తలంబ్రాల బియ్యం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 31**
**పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



శ్రీరామ నవమి సందర్భంగా జరిగే సీతారాముల కళ్యాణ మహెూత్సవం కోసం తలంబ్రాలు బియ్యాన్ని సిద్ధం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వేద పండితులు రుద్రపట్ల శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వడ్లు ఒలిచారు. సీతారాముల కళ్యాణానికి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు.

# గోర్ బోలి (లంబాడీ) భాషకు గౌరవం - తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం...

జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం .

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-31(అక్షరం న్యూస్)

గోర్ బోలి (లంబాడీ) భాషకు గౌరవం – తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం...అని రాజన్న సిరిసిల్ల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్ నాయక్ అన్నారులంబాడీల భాష గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రం లో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వారి ఆధ్వర్యంలో గిరిజన నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా భూక్య భాస్కర్ నాయక్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గిరిజన, బంజారాల భాష అయిన గోర్ బోలికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్య కల్పించాలని డిమాండ్ చేస్తున్న కూడా ఎవరు పట్టించుకోలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన బంజారాల పక్షాన నిలబడి భాష, సంస్కృతి ని గౌరవించి గోర్ బోలీ భాషను రాజ్యాంగ 8వ షెడ్యూల్ లో చేర్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారులంబాడి భాష పై అసెంబ్లీ తీర్మానం హర్షదాయకంఅని కొనియాడారు.గిరిజనులకు, బంజారాల గతంలో కానీ ప్రస్తుతం కానీ అండగా నిలబడి



వారి అభివృద్ధి కి కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని,.తెలంగాణ శాసన సభలో బిల్లును ఆమోదించిన విధంగా పార్లమెంటు లో కూడా గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో చేర్చే విధంగా బిల్లును ఆమోదించాలని, అందుకు బీజేపీ ఎంపీ లు మద్దతు తెలపాలని ఆయన అన్నారు. భారత దేశంలో 22 రాష్ట్రాలలో మాట్లాడే భాషగా ఉందని, అంతేకాకుండా రాజస్థాన్ మేవడ్ నుంచి వచ్చిన సంతతి బంజారా అని తెలియజేసారు. జిల్లా గిరిజన బంజారా పక్షాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ గిరిజన నాయకులు బాదావత్ గోవర్ధన్, లగవత్ పెద్ద మున్నా, లకవత్



చిన్న మున్నా , లకావత్ నర్సింలు,భూక్య గురుబాబు, రామావత్ చందు, బాదావత్ రమేష్, బుక్య మోహన్, మూడవత్ నవీన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామికం

**బీ ఆర్ ఎస్ భూ0పల్లి సురేందర్ రావు**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-31(అక్షరం న్యూస్)**



హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థుల ను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు భూ%శీ%పల్లి సురేందర్ రావు ఖండించారు. సోమవారంముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వారి ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పటు చేశారు. ఆదివారం హైదరాబాద్ లో సెంట్రల్ యూనివర్సిటీలో ఉగాది పండుగ రోజున 400 ఎకరాల భూమిని చదును చేసి విక్రయించాలనుకున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకున్న విద్యార్థినీ విద్యార్థులను పశవికంగా జుట్టుపట్టి.. ఈడ్చుకెళ్లి!.. అరెస్ట్ చేయడాన్ని ముస్తాబాద్ బీఆర్ఎస్ మండల పార్టీ పక్షాన, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఎన్నికలకు ముందు ప్రజారాజ్యం- ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అని అన్నారని, ప్రజారాజ్యం అంటే ప్రజా ప్రశ్నించే గొంతులను నొక్కడం నా అని ప్రశ్నించారు, ఇందిరమ్మ రాజ్యం అంటే ఆనాటి ఎమర్జెన్సీని తలపించే విధంగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు- ఇవి ఈనాటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విది విధానాలని ఏద్దేవా చేశారు., ఈ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి%ొ%. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలాన్ని తీవ్రంగా అందరూ వ్యతిరేకిస్తున్నారని. యూనివర్శిటీకి చెందిన భూములను వేలం వేయటమేంటని ప్రశ్నించారుఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు చెప్పిన విధానం. ప్రస్తుత ము ప్రజల వద్ద ప్రవర్తించే తీరు , అనేక విషయాలను ప్రజలు.విద్యార్థులు.విద్యావంతులు గమనించాలని కోరారు. ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆదివారం కంచ గచ్చి బౌలి లో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకీ ఈ రాష్ట్రంలో తప్పక ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి , కోడె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ లైన్ లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

.... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం

రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం






**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -31 అక్షరం న్యూస్**

ఆఫ్ లైన్ లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు. ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 2018 లో ఎస్సి, ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల కాలేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని అన్నారు. లిపెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి/31 వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బోడెపుడి కాలనీ మసీద్ ఆధ్వర్యంలో కులమతాలకతీతంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి మత సామ్రాస్యాన్ని చాటుతూ 330 కుటుంబాలకు విందు భోజనాలు ఏర్పాటు చేసి వారి ఇంటికి అందించారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి కాలనీ ఫిషరీష్ కాలనీ ముస్లింలు పాల్గొన్నారు .

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన.. ఎన్టీఆర్ కాలనీ యూత్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 31 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో సత్తా చాటి ఉద్యోగ అర్హత పొందారు. ఈ సందర్భంగా సోమవారం తల్లాడ ఎన్టీఆర్ కాలనీ కి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు సుస్మితాను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. తల్లాడ మండలంలోని స్టూడెంట్స్ కు స్ఫూర్తిదాయకంగా నిలిచినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీ యూత్ వేముల కోటేశ్వరరావు (కోటి), నవీన్, రామకృష్ణ, రాము, ఉదయ్, సాయి, ప్రసాద్, గోపి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన.. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 31 (అక్షరంన్యూస్)**



వైరా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని టిపిసిసి కార్యదర్శి 12, 13,14. వార్డుల నందు నివాసం ఉంటున్న ముస్లిం సోదరులు ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు పవిత్రమైన దినమని ఈరోజు ముస్లింల పవిత్ర గ్రంథం అయిన కురాన్ ఆవిర్భవించిన రోజని ముస్లిం సోదరుల కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క ట్ల.సంతోష్, కట్ల నాగరాజు, బండ్ల కృష్ణ, ఆకుల అప్పారావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్డి అన్వర్ పాషా, ఎస్కే అంజాద్ పాషా, ఎస్కే మోషిన్, అహ్మద్ పాషా, ఆజం పాషా తదితరులు పాల్గొన్నారు.

# పురాతన శివాలయం ప్రధాన ముఖద్వారానికి గేటు బహూకరణ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 31 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో పురాతన మల్లికార్జున స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన వనమా సుబ్బారావు -సీతా మహాలక్ష్మి కుమర్తె శ్రీమతి శ్రావణి- శ్రీనివాసరావు దంపతులు 50000/- యాభైవేల రూపాయల విరాళంతో మిట్టపల్లి లోని పురాతన మల్లికార్జున స్వామి ఆలయనికి ప్రధాన గేట్ నిర్మిచడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్..

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)**

పల్లా కిరణ్ మాతృమూర్తి పల్లా సుశీల ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరంలోని అన్ని వర్గాల నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ మాతృమూర్తి పల్లా సుశీల ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం కుల మతాల కు అతీతంగా అన్ని వర్గాల సుమారు 300 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిజమైన ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, కీర్తిశేషులు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ పల్లా కిరణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను నెమరు వేసుకొని మహిళలు పల్లా కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు

# ఎంపీ వద్దిరాజుకు టియుడబ్ల్యుజె ల(ఐజెయు) సన్మానం..

## జర్నలిస్టుల రైల్వేపాస్ లపై రాజ్యసభలో గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)**


జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పున:రుద్ధరణపై ఇటివల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50శాతం రాయితీ ను తిరిగి కొనసాగించేవిధంగా క్రషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన స్వగ్రహంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ముఖ్య నేతలు కలిసి క్రతజ్ఞతలు తెలిపి మెమోంటోతో సత్కరించారు.కరోనా కు ముందు దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే ఛార్జీలో యాభైశాతం రాయితీ సౌకర్యం ఉండేది.కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే పాస్ ల జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు.ఈవిషయంపై టియుడబ్ల్యుజె (ఐజెయు) పలు మార్లు ఎంపి వద్దిరాజు ను కలిసి విన్నవించడం జరిగింది.దీనికి స్పందించిన వద్దిరాజు ఇటివల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారు.రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వీని కుమార్ తో ప్రత్యేకంగా భేటి అయ్యి జర్నలిస్టుల రైల్వే రాయితీ గురించి ప్రత్యేకంగా వివరించి చెప్పారు.రైల్వేలో ప్రయాణించే వారందరికి టిక్కెట్ ధరలో 50శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ యాభై శాతంలో మరో 50శాతం రాయితీ కల్పించాలని వద్దిరాజు విపులంగా వివరించగా దానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు.ఈ రాయితీ సౌకర్యాన్ని పున:రుద్దరించేంత వరకు కేంద్రం పై వత్తిడి తీసుకొస్తానని ఈ సందర్బంగా వద్దిరాజు జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం తాము కూడా క్రషి చేస్తానని ఈ సందర్బంగా ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ,జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాలరావు,ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్,నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు,కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్‌ఆర్ నిర్మాణం మరింత ఆలస్యం..

## భూసేకరణ పూర్తయ్యేవరకూ ఆగినట్టే అందుకే ఏజెన్సీల ఖరారులో జాప్యం

హైదరాబాద్ - (అక్షరంన్యూస్)

ప్రాంతీయ రింగురోడ్డు (ట్రిపుల్‌ఆర్) ఉత్తర భాగం నిర్మాణం మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తున్నది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటం, భూసేకరణ ప్రక్రియ ఇంకా పూర్తకాకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. అందువల్లే ఏజెన్సీలను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతోంది. ముఖ్యమంత్రితోపాటు రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఇప్పటికే పలుమార్లు జాతీయ రహదారుల శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినా ఎలాంటి పురోగతి లేకపోవడమే ఇందుకు నిదర్శనం. ట్రిపుల్‌ఆర్‌ను రెండు దశల్లో అభివృద్ధి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో తొలుత ఉత్తర భాగాన్ని నిర్మించేందుకు టెండర్ల ప్రక్రియ చేపట్టినప్పటికీ దాఖలైన బిడ్లను మాత్రం తెరవడంలేదు.జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతోపాటు పీపీపీ అప్రైజల్ కమిటీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. దీంతో బిడ్లు తెరిచే గడువును ఇప్పటికే నాలుగుసార్లు వాయిదా వేశారు. భూసేకరణపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడం, పలుచోట్ల కోర్టు స్టే ఉత్తర్వు లు ఉండటంతో టెండర్ల విషయంలో తొందరపడరాదని కేంద్రం నిర్ణయించినట్టు అధికారవర్గాలు చెప్తున్నాయి.బిడ్లు తెరిస్తే ఎంపికైన ఏజెన్సీకి పనులు కేటాయించాల్సి వస్తుందని, ఆ తర్వాత ఏ కారణంచేతనైనా అవి ముందుకు సాగకపోతే ఏజెన్సీలు పనులను నిలిపివేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోపాటు భారీగా నష్ట పరిహారాన్ని డిమాండ్ చేస్తాయని, అందుకే అసలు బిడ్లే తెరవకుండా ఉంటే ఏ తలనొప్పి ఉండదని, భూసేకరణ పూర్తయ్యాకే పనులు చేపడదామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు భావిస్తున్నారు. దీనికి హైదరాబాద్-విజయవాడ రహదారిని ఉదాహరణగా చూపుతున్నారు.ఈ రహదారిని 8లేన్లుగా విస్తరించాలని ఒప్పందంలో ఉన్నప్పటికీ పనులు చేపట్టిన ఏజెన్సీ రాష్ట్ర విభజన వల్ల తనకు టోల్ వసూలు కావడంలేదనే కారణంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పనులు నిర్వహించకపోవడంతో దాదాపు పదేళ్లపాటు ఈ రహదారి విస్తరణకు నోచుకోలేదు. తొందరపడి ట్రిపుల్ ఆర్ విషయంలో కూడా ఏజెన్సీని ఎంపికచేస్తే ఇలాగే జరుగుతుందని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం.ఎకరం రూ.50 లక్షలు పలికే భూమికి రూ.6 లక్షల పరిహారమా?..ట్రిపుల్‌ఆర్ నిర్మాణం కోసం భూములిచ్చే రైతులకు నష్టపరిహారాన్ని చాలా తక్కువగా నిర్ణయించడంతో భూసేకరణ ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం రూ.2 లక్షలు, బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.50 లక్షలకుపైగా పలుకుతున్నది. కానీ, రూ.6 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో భూములిచ్చేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. మొత్తం 4,682 ఎకరాల్లో 3,261 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినప్పటికీ ఇంకా నష్టపరిహారాన్ని చెల్లించలేదు. అందులో దాదాపు 200 ఎకరాల అటవీభూమి ఉండటంతో ఆ భూమికి బదులుగా అటవీశాఖకు మరోచోట భూమి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. మిగిలిన భూముల విషయంలో రైతుల వ్యతిరేకత, కోర్టు కేసులు అడ్డంకిగా ఉన్నాయి. 232 ఎకరాలపై కోర్టు కేసులు ఉండగా.. 1,107 ఎకరాలు ఆర్బిట్రేషన్ వద్ద విచారణలో ఉన్నాయి.పరిహారం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి..ట్రిపుల్‌ఆర్‌ను నిర్మించే జిల్లాల్లో ఇప్పటికే భూముల ధరలను పెంచిన ప్రభుత్వం.. భూసేకరణ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ల నేతృత్వంలో ఆర్బిట్రేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ భూములు పట్టణానికి దగ్గరగా ఉన్నాయా, వాటిలో ఏటా ఎన్ని పంటలు పండుతాయి, ప్రస్తుతం ఆ భూముల ధరలు ఎలా ఉన్నాయి. భవిష్యత్తులో వాటి విలువ ఏ మేరకు పెరగవచ్చన్న అంశాల ఆధారంగా ఆర్బిట్రేషన్ ఖరారు చేసిన ధరలను ఎన్‌హెచ్‌ఏఐ చెల్లించాల్సి ఉం టుంది. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్నవారికి గ్రామీణ ప్రాంతాల్లో అయితే మార్కెట్ ధరకు కనీసం రెండు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో అయితే నాలుగు రెట్లు అధికంగా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తే భూసేకరణ సాధ్యంకాదని నిర్ణయానికొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. రైతులకు సాధ్యమైనంత ఎక్కువ నష్టపరిహారం చెల్లించాలని కేంద్రాన్ని కోరింది. గ తంలో ఎన్‌టీపీసీ చెల్లించిన విధంగా ఎకరాకు కనీసం రూ.30 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కానీ, ఒకచోట అధికంగా చెల్లిస్తే ప్రతిచోటా ఇదే విధమైన డిమాండ్లు వస్తాయని, రోడ్ల నిర్మాణం ముందుకుసాగే వీలుండదని ఎన్‌హెచ్‌ఏఐ భావిస్తున్నట్టు తెలిసింది.




## 2 సెంటర్లు.. 74 మంది ర్యాంకర్లు..

**టాప్ 10లో ఏడుగురు ఓసీలే**
**ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం**
**ఒకే మార్కుపై చాలా మంది అభ్యర్థులు**
**రీ కౌంటింగ్‌లో ఒక్క మార్కూ పెరగలే**
**గ్రూప్ -1 మెయిన్స్ జీఆర్ఎల్ విడుదల**
**టాపర్‌కు 550 మార్కులు, ఆ తర్వాత ర్యాంకర్‌కు 535.50 మార్కులు**
**టాప్ 500లో లేని తెలుగు మీడియం అభ్యర్థి**
**మూల్యాంకనంపై తీవ్ర అభ్యంతరాలు**




మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 10 -15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లున్నారు. మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేరు. టాప్ 1000లో మూడు సెంటర్ల నుంచి ఒక్కరు కూడా లేరు. ఇదేలా సాధ్యం? ఒక సెంటర్ నుంచి 970 -950 మంది రాస్తే టాప్ 500లో ఒక్కరూ లేకపోవడమేమిటి?. టాప్ 500లో కోఠి మహిళా కాలేజీలోని రెండు సెంటర్లలో రాసిన అభ్యర్థులే 74 మంది ఎలా ఎంపికయ్యారు? టాప్ 100, టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేరు?గ్రూప్ -1 మెయిన్స్ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్)ను ఉగాది పర్వదినాన టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 21,085 మంది అభ్యర్థుల జాబితాను కమిషన్ ప్రకటించింది. టాప్ -10లో ఆరుగురు మహిళలుండగా, నలుగురు పురుష అభ్యర్థులున్నారు. మొత్తం 900 మార్కులకు 550 మార్కులతో జనరల్ క్యాటగిరీకి చెందిన మహిళా అభ్యర్థి టాపర్‌గా నిలిచారు. ఈ ఫలితాలపై అభ్యర్థులు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఇందులో చాలా అక్రమాలు జరిగాయని చెప్తున్నారు. మెయిన్స్ మూడో ర్యాంకును నాన్ లోకల్ అభ్యర్థి ఎగరేసుకుపోయారు. టాప్ 10లో బీసీలు ముగ్గురు ఉంటే, మిగతా వారంతా ఓసీలే ఉన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఒక్కరు కూడా టాప్ 10లో లేరు. ఇక టాప్ -20లో ఒక ఒక్క ఎస్టీ అభ్యర్థి ఉండగా, ఎస్సీలు ఒక్కరు కూడా లేరు. ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం చేశారని ఆయా వర్గాల అభ్యర్థులు మండిపడుతున్నారు.రీకౌంటింగ్‌లో నో మార్క్స్!.. ఇక రీ కౌంటింగ్ పెట్టుకున్న వారికి ఒక్క మార్కు కూడా పెరగలేదు. 20వ ర్యాంకును కూడా నాన్ లోకల్ అభ్యర్థే కైవసం చేసుకోవడం గమనార్హం. ఇలా గ్రూప్ -1 మెయిన్స్ మూల్యాంకనంపై అభ్యర్థులు పలు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. కోఠి ఉమెన్స్ కాలేజీలోని సెంటర్లలో పరీక్షలు రాసిన వారే టాపర్లుగా నిలిచారని ఆరోపిస్తున్నారు. కోఠి మహిళా కాలేజీలోని రెండు సెంటర్లలో పరీక్ష రాసిన వారిలో 74 మంది టాప్ 500లో నిలిచారు. ఉర్దూలో రాసిందే 9 మంది కాగా, ఓ మహిళా అభ్యర్థికి 18వ ర్యాంకు వచ్చింది. ఇదెలా సాధ్యమని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఫలితాల్లో ఒకే మార్కు మీద పదుల సంఖ్యలో అభ్యర్థులున్నారు. కొన్ని మార్కులపై 20 -30 మందిదాకా అభ్యర్థులుండటం గమనార్హం.అశోక్‌నగర్‌లో పోస్టర్లు.. తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని, మార్కులు తక్కువ వేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి అశోక్‌నగర్‌లో పోస్టర్లు వెలిశాయి. 'టీజీపీఎస్సీని ఏలుతున్నది బహుజనులే అయినా బహుజనుల బతుకులు నాశనం' అంటూ వెలసిన పోస్టర్లు కలకలం సృష్టిస్తున్నాయి. 'గ్రూప్ -1లో పాడె మీదికి తెలుగు భాష'.. 'తెలంగాణ తెలుగోడా గ్రూప్ -1 అన్యాయంపై గొంతెత్తరా'.. 'తెలుగు భాష ప్రామాణికం కాదు- టీజీపీఎస్సీ', 'తెలుగులో రాస్తే నీ మెడకు ఉరితాడే, తెలుగులో రాస్తే మార్కులు వేయం %-% టీజీపీఎస్సీ', 'తెలుగు భాష అంటే తన్నుడే %-% టీజీపీఎస్సీ', 'తెలుగుభాషను చంపుతున్నా పట్టించుకోని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ' అని పేర్కొంటూ పోస్టర్లు వేశారు. టీజీపీఎస్సీ తీరును నిరసిస్తూ నిరుద్యోగులు ఈ పోస్టర్లు వేసినట్టు నిరుద్యోగ జేఏసీ నేత జనార్ధన్ తెలిపారు.మూల్యాంకనంలో అవకతవకలు..మెయిన్స్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు జరిగినయి. పేపర్ -4 పర్యావరణం సబ్జెక్టును దిద్దేందుకు వాల్యుయేటర్లను పెట్టలేదు. ఒక్క జనరల్ ఎస్ఏ పేపర్‌ను దిద్దడానికి ఏడు సబ్జెక్టుల నుంచి అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు ఉండాలి. సైన్స్ అండ్ టెక్నాలజీకి 10 రకాల సబ్జెక్టు నిపుణులుండాలి. కానీ అనుభవం లేని డిగ్రీ లెక్చరర్లతో పేపర్లు దిద్దించారు. సెలవు దినాల్లో జీఆర్ఎల్ ఇవ్వడం అనుమానాలకు తావిస్తున్నది.జ్యుడీషియల్ విచారణ జరపాలి.. మెయిన్స్ పరీక్షలు సహా ఫలితాల ప్రకటనలో టీజీపీఎస్సీ వైఖరి సందేహాస్పదంగా ఉన్నది. జీఆర్ఎల్ చూస్తుంటే ఇది గ్రూప్ -1 పరీక్షనా? లేక పదో తరగతి పరీక్షనా? అన్న సందేహాలు వస్తున్నాయి. రెండు సెంటర్ల నుంచే టాప్ 500లో 75 మంది ఉన్నారు. ఈ రెండు కేంద్రాల్లోనే అత్యధిక మార్కులు రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. మెయిన్స్ ఆన్సర్ షీట్లను తిరిగి మూల్యాంకనం చేయాలి. గ్రూప్ -1 రిక్రూట్‌మెంట్‌లో భారీ అక్రమాలు జరిగినట్టు తెలుస్తున్నది. గ్రూప్-1 రిక్రూట్‌మెంట్‌పై జ్యూడీషియల్ కమిషన్‌ను వేసి విచారణ జరపాలి.అభ్యర్థుల అభ్యంతరాలివే!.. 21,093 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరనట్టు టీజీపీఎస్సీ ప్రకటించింది. 20,161 పేపర్లకే మూల్యాంకనం చేశామంటున్నది. మరి 932 మంది పేపర్లు ఏమైనట్టు?మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 10 -15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లున్నారు. మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేరు. టాప్ 1000లో మూడు సెంటర్ల నుంచి ఒక్కరు కూడా లేరు. ఇదేలా సాధ్యం? ఒక సెంటర్ నుంచి 970 -950 మంది రాస్తే టాప్ 500లో ఒక్కరు లేకపోవడమేమిటి? టాప్ 500లో కోఠి మహిళా కాలేజీ సెంటర్‌లో రాసిన అభ్యర్థులే 75 మంది ఎంపిక. దాదాపు 9 వేల మంది రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

## సొరంగమార్గంలో మరో 4 షీర్ జోన్లు.. టన్నెల్ నిర్మాణంపై సందిగ్ధం!




హైదరాబాద్ - (అక్షరంన్యూస్)

ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) టన్నెల్ నిర్మాణ మార్గంలో మరో 4 షీర్ జోన్లు ఉన్నట్టుగా అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆ నాలుగు షీర్ జోన్లు అత్యంత ప్రమాదరకరంగా ఉన్నట్టు తేల్చి చెప్తున్నారు. ఇవి పనులకు అత్యంత ఇబ్బందికరంగా మారుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీంతో మిగతా సొరంగమార్గం నిర్మాణంపై సందిగ్ధం నెలకొన్నది. సొరంగం తవ్వాల్సిన మార్గంలో మొత్తంగా 11 షీర్ జోన్లు ఉండగా, ఇప్పటికే 6 జోన్లను దాటి పనులు చేపట్టారు. ప్రస్తుతం ప్రమాదం సంభవించిన జోన్ మినహాయిస్తే మరో 4 జోన్లు ఉన్నాయన్నమాట.శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 43.93 కిలోమీటర్లు సొరంగమార్గం ద్వారా కృష్ణా జలాలను దిండి నది వద్ద నిర్మించే రిజర్వాయర్‌లో (నక్కలగండి తండా) కలుపుతారు. ఈ సొరంగం తవ్వకం పనులను వ్యతిరేక దిశలో ఇరువైపుల నుంచి ప్రారంభించారు. శ్రీశైలం రిజర్వాయర్ గట్టు నుంచి అచ్చంపేట మండలం దోమలపెంట నుంచి ఇన్‌లెట్, మహబూబ్‌నగర్ జిల్లా మ్యంవారిపల్లె నుంచి అవుట్‌లెట్ టన్నెల్ పనులను ప్రారంభించారు.అందులో ఇన్‌లెట్ చివర నుంచి 13.937 కి.మీ, అవుట్‌లెట్ నుంచి 20.435 కి.మీ. కలిపి ఇప్పటివరకు మొత్తంగా 34.372 కి.మీ. సొరంగమార్గం పనులు పూర్తయ్యాయి. ఇంకా 9.560 కి.మీ. మేర సొరంగం తవ్వాల్సి ఉన్నది. అయితే ప్రస్తుతం ఇన్‌లెట్ వైపు 13.93 కి.మీ. వద్ద సొరంగం కూలి ప్రమాదం జరిగి 8 మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారు. ఇప్పటికే ఇద్దరి మృతదేహాలను వెలికి తీయగా, ఇంకా ఆరుగురు కార్మికుల అచూకీ లభించలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

షీర్ జోన్లు ఉంటే జరిగేది ఇదే..ీ ర్ జోన్ అంటే పగులువారి రాతిపొరలు ఉండే ప్రాంతం. ఆ పగుళ్లలో మట్టి, నీరు చేరడంతోపాటు రాతిపొరలు భౌతిక ఒత్తిళ్లకు గురవడం, రాళ్ల భాగాలు ఒకదానికొకటి వ్యత్యాసంగా తేలికగా జారిపోవడం, కదలికలకు గురవడం, పూర్తిగా వదులుగా మారిపోయి ఉంటాయి. ఫలితంగా భూప్రకంపనలకు గురవుతుంటుందని నిపుణులు వివరించారు. సొరంగ నిర్మాణాల వైఫల్యాలకు ప్రధానంగా ఇలాంటి జోన్లే కారణంగా నిలుస్తాయని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. అలాంటి జోన్లలో సొరంగ నిర్మాణాలను చేపట్టే సమయంలోనే అనేక రకాలుగా అధ్యయనాలు చేయాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. టన్నెల్‌లో అలాంటి షీర్ జోన్‌లోనే ఇటీవల ప్రమాదం సంభవించి, 8 మంది గల్లంతయ్యారు.

తొలినాళ్లలోనే 11 షీర్ జోన్ల గుర్తింపు..2005లో ఎస్ఎల్‌బీసీ అలైన్‌మెంట్ సమయంలోనే సొరంగ నిర్మాణ మార్గంలో మొత్తంగా 11 షీర్ జోన్లను గుర్తించినట్టు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు ఇన్‌లెట్, ఔట్‌లెట్ మొత్తంగా కలిపి 6 షీర్ జోన్లను దాటుకుని సొరంగ నిర్మాణం కొనసాగించిచారు. ప్రస్తుతం ప్రమాదం సంభవించిన ప్రాంతంలో షీర్ జోన్ 8-15 మీటర్ల వరకు విస్తరించి ఉండగా, రాబోయే జోన్లు 20-50 మీటర్ల వరకు విస్తరించి ఉన్నట్టుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూలిన సొరంగం ప్రాంతంలో శిథిలాలను తొలగించి తవ్వకం పనులను పునరుద్ధరించినా అది కూడా కత్తిమీది సాములాంటిదేనని అధికారవర్గాలు వివరిస్తున్నాయి.

లోతైన అధ్యయనాలు అవసరం..షీర్ జోన్ అనేది భూప్రకంపనాలకు అత్యంత ప్రభావితమైన ప్రాంతమని, ఇలాంటి చోట్ల భూభౌతిక అధ్యయనాల ఆధారంగానే నిర్మాణాలను చేపట్టాల్సి ఉంటుందని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ప్రధానంగా భూమిలోని రాళ్ల దృఢత్వాన్ని అంచనా వేసేందుకు సెస్మిక్ టోమోగ్రఫీ, భూపొరల్లోని మార్పులను అర్థం చేసుకునేందుకు గ్రావిటీ సర్వే, భూ ఉష్ణోగ్రతలతో వాటిల్లే మార్పులను గుర్తించేందుకు మ్యాగ్నెటిక్ సర్వే, భూమిలోపలి నీటి నిక్షేపాలను, ప్రవాహరీతులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు రీసిస్టివిటీ టెస్టింగ్, భూపొరల్లో ఒత్తిడిని గుర్తించేందుకు స్ట్రెయిన్ గేజ్ తదితర పరీక్షలను నిర్వహించాల్సి ఉంటుందని చెప్తున్నారు. భౌగోళిక నమూనాకు సంబంధించి కచ్చితత్వం కోసం బోర్‌హోల్స్ ద్వారా సర్వేలు నిర్వహించి రాతి రకం, వాతావరణ తీవ్రత తదితర అంశాలను, పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. మెటీరియల్ సైన్స్, రాక్ మెకానిక్స్, జియాలజికల్ తదితర విభాగాల సమ్మేళంతో అధ్యయనం చేయాల్సి ఉంటుందని చెప్తున్నారు. ఆయా అధ్యయనాల అనంతరమే నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అనేక ముందస్తు రక్షణ జాగ్రత్తలను పాటిస్తూ పనులను చేపట్టాల్సి ఉంటుందని తేల్చి చెప్తున్నారు.

## పింఛన్ బాంచెన్.. మార్చి ముగుస్తున్నా అందని సొమ్ము!

**ఆసరా పింఛన్ల పంపిణీలో జాప్యం**
**ప్రతినెలా గత నెల పింఛనే పంపిణీ**
**లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు**
**ఇప్పటికే రెండు నెలల పింఛన్ ఎగవేత**
**ఇబ్బందుల్లో పండుటాకులు, దివ్యాంగులు**



హైదరాబాద్ - (అక్షరంన్యూస్)

నేటితో మార్చి నెల ముగుస్తుంది. గత ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆసరా పింఛన్ సొమ్మును ఈ నెల మొదటివారంలో ఇచ్చింది. ఈ నెలలో ఇవ్వాల్సిన ఆసరా పింఛన్ సొమ్మును నెల ముగుస్తున్నా ఇవ్వనేలేదు. ఇది ఈ ఒక్క నెలలోనే కాదు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక ప్రతి నెలా ఆసరా పింఛన్ సొమ్మును ఒక నెల ఆలస్యంగా ఇస్తూ వస్తున్నది. దీంతో 'ఆసరా'పైనే ఆధారపడే లక్షలాది మంది పండుటాకులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఎదురుచూపులు తప్పడంలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతినెలా మొదటి తారీఖున పింఛన్ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. 16 నెలలు కావస్తున్నా దానిని అమలు చేయలేకపోతున్నది. దీంతో రాష్ట్రంలోని సుమారు 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పింఛన్ సొమ్ము పెంచుడు అటుంచి, నెలనెలా ఇవ్వండి మహాప్రభో.. అటూ వేడుకుంటున్నారు. ఈ విషయమై వివిధ ప్రజాసంఘాల నాయకులు పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా చలనం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగినా సర్కారు దిగిరావడమే లేదు. కేసీఆర్ హయాంలో టంఛన్‌గా కేసీఆర్ పదేండ్ల పాలనలో టంఛన్‌గా ఆసరా పింఛన్ సొమ్ము లబ్ధిదారుల చేతికి అందేది. ఒకటో తారీకు రాకముందే ఖాతాల్లో జమయ్యేది. దీంతో లబ్ధిదారులు దీమాగా ఉండేది.

మందుబిళ్లల కొనుగోలుతోపాటు చిన్నచిన్న అవసరాలు తీర్చుకొనేది. కానీ కాంగ్రెస్ వచ్చాక లబ్ధిదారులకు మళ్లీ కష్టాలు మొదయ్యాయి. నెలానెలా పింఛన్ నగదుకోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. బ్యాంకులు, పోస్టాఫీసుల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతున్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితుల్లో మళ్లీ కుటుంబ సభ్యులను దేహీ అంటూ దేబరించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తమ గోడు పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఏనాడూ బాధపడలేదని, ప్రతినెలా వేళకు పింఛన్ సొమ్ము అందేదని ఆయనను తలుచుకుంటున్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో మొండిచెయ్యి.. అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే రూ.2,016గా ఉన్న ఆసరా పింఛన్ సొమ్మును రూ.4,000 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించనేలేదు. కనీసం పెంచకపోగా, 2023 ఆగస్టు, 2024 జనవరి నెలల పింఛన్ సొమ్ము రూ.2వేల కోటను లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎగ్గొట్టింది.

## మోదీ రిటైరవుతున్నారా? రౌత్ కామెంట్‌కు ఫడ్నవీస్ కౌంటర్



ముంబై: ప్రధాని మోదీ రిటైర్‌కాబోతున్నట్లు శివసేన యూబీటీ నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఖండించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రధాని అభ్యర్థిగా మోదీ పోటీ చేస్తారని తెలిపారు. ఈ దేశాన్ని మోదీ ఇంకా చాన్నాళ్లు పాలిస్తారని ఫడ్నవీస్ పేర్కొన్నారు.నాగపూర్‌లోని ఆర్‌ఎస్ఎస్ కార్యాలయాన్ని ఆదివారం ప్రధాని మోదీ విజిట్ చేశారు. దీనిపై సంజయ్ రౌత్ వ్యాఖ్యానిస్తూ.. మోదీ తన రిటైర్మెంట్ గురించి సంఘ్ చీఫ్ మోహన్ భగత్‌తో చర్చించేందుకు వెళ్లినట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాఖ్యలను ఫడ్నవీస్ ఖండిస్తూ.. 2029లోనూ ప్రధానిగా మోదీ పోటీ చేస్తారని తెలిపారు. మోదీ వారసులపై ఎటువంటి చర్చ జరగలేదని ఆర్ఎస్ఎస్ నేత సురేశ్ భయ్యాజీ జోషీ తెలిపారు. నాగపూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. మోదీ వారసున్ని వెతుకాల్సిన అవసరం లేదన్నారు. మోదీయే తమ నాయకుడని, ఆయన ఆ పదవిలో కొనసాగుతారన్నారు.నాయకుడు యాక్టివ్‌గా ఉన్న సమయంలో.. ఆయన వారసుల గురించి చర్చించడం భారతీయ సంప్రదాయంలో సరైన అంశం కాదని సీఎం ఫడ్నవీస్ తెలిపారు. మన సంస్కృతిలో తండ్రి జీవించి ఉండగా వారసుల గురించి ఆలోచించలేమన్నారు. అది మొఘల్ సంస్కృతి అని, ఈ అంశాన్ని చర్చించే సందర్భం రాలేదన్నారు. మోదీ వారసుడు మహారాష్ట్ర నుంచి రానున్నట్లు రౌత్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దేశ రాజకీయ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్

## పవిత్ర రంజాన్ పండుగ రోజున ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 31 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ ముస్లింసోదర, సోదరిమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గిరిబాబు తెలియజేశారు. పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని, లిఏన్కూర్ మండలం బురద రాఘవాపురం గ్రామంకు చెందిన చాంద్ పాషా ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్ధన కార్యక్రమంలో లకావత్ గిరిబాబు పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ అనేది నిస్వార్ధతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం అని ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయాకరుణలు నింపుతుంది అని అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది అనిముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ సంధర్భంగా మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను ప్రార్ధిస్తున్నట్లు తెలిపారుఅనంతరం ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి శుభాకాంక్షలు అనంతరం వారితో ముచ్చటించి,వారి అభిప్రాయాలు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల నాయకులు హరికృష్ణ జూలూరుపాడు మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ యువజన నాయకుడు రాహుల్



ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 31(అక్షరం న్యూస్)

సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని. పోత్కపల్లి ఓదెల కనగర్తి కొలనూరు గుంపుల గూడెం గ్రామంలో ముస్లిం సోదరులు జామా మసీదు వద్ద రంజాన్ పండగ సందర్భంగా భారీ ఎత్తున నమాజ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిరి శెట్టి రాహుల్ మాట్లాడుతూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు.

## మార్చి 31వ తేదిలోగా అర్హత కలిగిన రైతులందరికి రైతు భరోసా ఇస్తామన్న సీఎం మాటలు నీటి మూటలే..

- **ఇచ్చిన గడువు ముగుస్తున్నా లబ్ధిదారుల ఖాతాలలో జమ కాని రైతు భరోసా..**
- **రైతులకు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్న అధికారులు..**
- **మాటలకే పరిమితం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 31 (అక్షరంన్యూస్)

తక్షణమే అర్హత కలిగిన రైతులందరికి రైతు భరోసా వెయ్యాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు చాలా వ్యత్యాసం ఉందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారుమార్చి 31 లోగా అర్హత కలిగిన రైతులందరి ఖాతాలలో వేస్తానన్న రైతు భరోసా ఏమైంది అని ప్రశ్నించారు..ఇచ్చిన గడువు ముగుస్తున్నా,రాష్టంలో ఉన్న సగం మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కాలేదు అని, బహిరంగ సభ పెట్టి ఉకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు,రైతులకు లాభం చేకూరదని తక్షణమే రైతు భరోసా ఖాతాలలో జమ చేసి వారి చిత్త శుద్ధిని నిరుపించుకోవాలని హితవు పలికారు .





## ముస్లిం సోదరులకు దయాకర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు..

**ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థన..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నేరుగా ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి మరీ వారిని ఆలింగనం చేసుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, షేక్ ఇమామ్ భాయ్, సాధిక్ అలీ లకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గా వద్దకు వెళ్లి అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.









## డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూరకుల కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తారు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు..

**మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,**

**మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపీ నామ**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)

సోమవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి,

బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు

కాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి ,కోటూరి మోహన్ ,యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పీటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదె సురేష్ , వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ తదితరులు పాల్గొన్నారు.





# మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్ర పండుగ రంజాన్...





### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల..

### పాల్వంచ ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ ముబారక్ తెలిపిన కొత్వాల..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)

మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి

చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్థనలు జరిగాయి. అనంతరం ఈద్గా ఎదుట కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులమతల కతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుహను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్నీ పెంపోందిస్తుందని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, ఎస్ కె చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, ఎస్ కె బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎస్ కె షఫి, సందు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

మార్చి/తల్లాడ31 (అక్షరంన్యూస్)

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిథ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్దికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు.

తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

**మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం**

**రైతులను ఆదుకునేలా సహకార వ్యవస్థ**

హైదరాబాద్,మార్చి31 (అక్షరంన్యూస్)

సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులో

దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు.తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి.

# సన్న బియ్యం పథకం విజయవంతం చేయండి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం: పాలేరు నియోజకవర్గంలో రేపటి నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు కానున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అన్ని మండలాల్లో విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగే బియ్యం పంపిణీ కేంద్రాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతినిధులుగా ప్రజలకు పథకం ఆవశ్యకతను గురించి వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్.. వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 31 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లోని మజీద్ లో సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా మజీద్ ప్రెసిడెంట్ సయ్యద్ అలియుద్దీన్ అహ్మద్ తో పాటు,మత పెద్దలు, ముస్లీం సోదరులనులను కాంగ్రెస్ నాయకులు,మండల మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు.అనంతరం పలువురు ముస్లింల ఆహ్వానం మేరకు వారి ఇండ్లకు వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి నరసింహారెడ్డి, కో-ఆప్షన్స్ సభ్యుడు తాజుద్దీన్, నిస్సార్,రఫిక్, షన్, సద్దాం,నేహాల్ బాబాయ్, రావుల కృష్ణ గౌడ్,గుంటి మధుకర్, వరాల అనిల్, కొంగల సతీష్, సాగర్,రమేష్ చింటూ,బుర్ర వెంకటేష్ గౌడ్,సందీప్, సయ్యద్ షౌకత్ అలీ, బాబు పటేల్, నిహాల్ హుస్సేన్, జుబీర్, జమీల్, జునేద్, మీరు మమ్మద్ సోహెల్, తాజముల్, ఇబ్రహీం, సత్తార్ షాను, నజీర్ యూనిస్, తాజుద్దీన్ ,మొయిబ్, సాజిద్ కాసిం సయ్యద్, హుస్సేన్ ఇస్మాయిల్ ముస్లీంలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు .

# చిన్నారి శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ ఎస్సై కొండలరావు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ31 (అక్షరంన్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్, చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి, దారా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ ను కోల్పోవడం కాంగ్రెస్ కు తీరని లోటు

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 31: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ లింగాల నరసింహా రెడ్డి మృతి కాంగ్రెస్కు తీరని లోటు అని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ సోమవారం జరిగిన నరసింహా రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నరసింహా రెడ్డి లాంటి సీనియర్ నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్కు తీరని లోటు అని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని భగవంతున్ని ప్రార్ధించారు. కార్యక్రమంలో లింగాల సతీష్ చందర్ రెడ్డి, జగదీష్ చందర్ రెడ్డి, మాసాన్పల్లి లి%శీ% గాజీ, గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గొట్టం భాస్కర్ రెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, మేకల నరేందర్, మ ల్కపురం లక్ష్మయ్య, షబ్బీర్ మియా. పోకల శ్రీనివాస్, పేర్నె రవి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## హైప్ పెంచిన రంజాన్ లుక్




డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి  మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

## ఉగాది పూజల్లో రాంచరణ్ దంపతుల కూతురు క్లింకార



రామ్ చరణ్, ఉపాసన ముద్దుల గారాల పట్టి క్లింకార గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. 2023 జూన్ 20న క్లింకార జన్మించగా, ఆ సమయంలో అభిమానులు పెద్ద ఎత్తున పండగలే జరిపారు. క్లింకార పుట్టగానే మెగా ఇంట పట్టలేని సంతోషం కనబడింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసనల మొదటి బిడ్డగా, మెగా వారసురాలిగా క్లింకార జన్మించడంతో సంబరాలు అంబరాన్నంటాయి. అయితే క్లింకార పుట్టినప్పటి నుండి ఆ చిన్నారి ఫేస్ ఎలా ఉందో చూడాలని మెగా ఫ్యాన్స్ ఆరాటపడుతూనే ఉన్నారు. కాని క్లింకార ఏ ఫొటో షేర్ చేసిన కూడా అందులో క్లింకార ఫేస్ కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. మెగా మనవరాలిగా, వారసురాలిగా క్లింకార ఇప్పటికే ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. చిన్నారికి క్లింకార అనే పేర పెట్టడం వెక కూడా ప్రత్యేకత ఉంది. ప్రపంచం మొత్తానికి శక్తిని ప్రసాదించే అమ్మవారి సహస్రనామాల్లో క్లిన్ కారా ఒకటి కాగా, అమ్మవారి అసమాన శక్తికి ఈ పదం అద్దం పడుతుంది. అపారమైన శక్తిని తనలో నిక్షిప్తం చేసుకుందనడానికి నిదర్శనంగా లలిత సహస్ర నామాల్లో క్లిన్ కారా అనే పేరును ఉపయోగిస్తారు. అంతటి గొప్ప పేరును మెగా ప్రినెన్స్ కు నామకరణం చేయడం విశేషం. కొణిదెల క్లింకార అనే పేరు ఇప్పుడు బ్రాండ్ అయిపోయింది.అయితే తాజాగా మెగా కోడలు ఉపాసన తన ఇంట్లో ఉగాది పండగ వేడుకలకి సంబంధించి ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో ఉపాసన, క్లింకార, సురేఖలు పూజ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్టు కనిపించింది. అయితే ఇందులో క్లింకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారిని ఫేస్‌ని లవ్ ఎమోజీతో కవర్ చేసిన కూడా సైడ్ యాంగిల్‌లో కాస్త కనిపిస్తుండడంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. బేబి పింక్ డ్రెస్ ధరించి పద్ధతిగా పూజలో కూర్చున్న క్లింకార ఫోటోలని నెటిజన్స్ తెగ వైరల్ చేస్తున్నారు.

## నిరాశపర్చిన రష్మిక సికిందర్



స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మిక కు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆ తర్వాత యేడాది 2024 డిసెంబర్ లో వచ్చిన 'పుష్ప -2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయిలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. బట్... ఈద్ కానుకగా ఆదివారం విడుదలైన సల్మాన్ ఖాన్ మూవీ 'సికందర్' (%ాఅఝఅఝుతీ%) ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది. తమిళ దర్శకుడు ఎ. ఆర్. మురుగదాస్ తెరకెక్కించిన ఈ సినిమా రెగ్యులర్ ఫిల్మ్ గోయర్స్ ను మాత్రమే కాదు సల్మాన్ ఖాన్ అభిమానులనూ మెప్పించలేకపోయింది. ఈద్ కానుకగా వచ్చిన సల్మాన్ ఖాన్ గత చిత్రాల స్థాయి ఓపెనింగ్ కూడా 'సికందర్' కు దక్కలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# నా కొడును బలిపశువును బలిచేయొద్దు

### స్టార్‌హీరో తల్లి ఆవేదన


ప్రస్తుతం మలయాళ సినిమాలు అన్ని భాషలలో సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. మలయాళ సినిమాలు ఓటీటీలో తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నాయి. అయితే ఈ సినిమాలని పలు వివాదాలు కూడా చుట్టు ముడుతున్నాయి. అయితే మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ డైరెక్షన్లో తెరకెక్కిన 'ఎల్2: ఎంపురాన్' మూవీపై వివాదాలు చుట్టుముడుతున్నాయి. మార్చి 27న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా రెండ్రోజుల్లోనే రూ.100కోట్ల కలెక్ట్ చేసి మరోసారి మలయాళ మూవీ క్రేజ్ ఏంటో నిరూపించింది. అయితే ఈ చిత్రంలో హిందువులను కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ ఆర్ఎస్ఎస్ సహా పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై ఇప్పటికే హీరో మోహన్‌లాల్ క్షమాపణలు చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి, నటి మల్లిక ఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదని.. కావాలనే అతడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ మల్లిక మండిపడ్డారు.తెర వెనక ఏం జరిగిందో నాకు తెలుసు. నా బిడ్డని అన్యాయంగా నిందిస్తున్నారు. మోహన్‌లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను



పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. ఇప్పుడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశు వును చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని రాసుకొచ్చారు. మోహన్‌లాల్‌కు తెలియకుండా ఇందులో కొన్ని సన్నివేశాలు జోడించారంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఆయన కూడా సినిమాను చూశారు. నా కుమారుడు ఎప్పుడూ ఎవరి వ్యక్తిగత నమ్మకాలను వ్యతిరేకించలేదు.' అని మల్లిక ప్రశ్నించారు. పృథ్వీరాజ్ మోసం చేశాడని మోహన్‌లాల్ గానీ, చిత్ర నిర్మాతలు గానీ ఎవరూ చెప్పనప్పుడు బయటికి వారికి ఏం సంబంధం. మోహన్‌లాల్ నాకు ఎప్పటినుంచో తెలుసు. నాకు తమ్ముడులాంటి వారు. ఎన్నో సందర్భాల్లో పృథ్వీరాజ్‌ని ప్రోత్సహించాడు. ఇప్పుడు మోహన్‌లాల్‌కు, నిర్మాతలకు తెలియకుండా నా కొడుకును బలిపశువును చేయాలని కొందరు చూస్తున్నారు' అన్నారు మల్లిక. ఇక మోహన్ లాల్ కూడా ఈ వివాదంపై స్పందిస్తూ క్షమాపణలు తెలియజేశారు. 'ఎంపురాన్' చిత్రంలోని కొన్ని రాజకీయ, సామాజిక ఇతివృత్తాలు చాలా మందికి తీవ్ర బాధను కలిగించాయని తెలిసింది. నా సినిమాల్లో ఏ రాజకీయ ఉద్యమం, భావజాలం లేదా మతపరమైన సమూహం పట్ల ద్వేషం ఉండకుండా చూసుకోవడం ఒక నటుడిగా నా కర్తవ్యం. అలాంటి అంశాలను సినిమా నుండి ఖచ్చితంగా తొలగించాలని మేము కలిసి నిర్ణయించుకున్నాము. మీ ప్రేమ, నమ్మకమే నా బలం" అని మోహన్ లాల్ రాసుకొచ్చారు.

# మోనాలిసా సినిమా డైరెక్టర్ అరెస్టు..?

మహా కుంభమేళాలో పూసలు, రుద్రక్ష మాలలు అమ్మి సోషల్ మీడియాలో వైరల్ అయిన నిరుపేద అమ్మాయి మోనాలిసాకు సినిమా ఆఫర్ ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. అత్యాచారం కేసులో ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే అతడి బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో పోలీసులు సనోజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఝాన్సీకి చెందిన ఒక యువతిని సినిమాలో పాత్ర ఇప్పిస్తానని ప్రలోభపెట్టాడని దర్శకుడు సనోజ్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత సదరు అమ్మాయిని శారీరకంగా వేధించారని.. ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం 2020లో టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సనోజ్ మిశ్రాను కలిశానని..సినిమాలో అవకాశం ఇస్తానని చెప్పి ఎక్కువగా ఫోన్స్ చేసేవాడని.. ఆపై దర్శకుడు 17 జూన్ 2021న తనకు కాల్ చేసి ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు చెప్పాడాని.. తనను కలవడానికి రావాలని..



లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని బాధితురాలు పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. మరుసటి రోజు జూన్ 18, 2021న దర్శకుడు మళ్లీ ఫోన్ చేసి రైల్వే స్టేషన్‌కు రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని.. చేసేది లేక రైల్వే స్టేషన్ కు వెళ్తే.. తనను రిసార్ట్‌కు తీసుకెళ్లాడని.. ఆ పై మత్తు మందు ఇచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని.. ఆపై అసభ్యకరమైన ఫోటోస్, వీడియోస్ తీసి బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అనేకసార్లు దాడికి పాల్పడ్డారని.. సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తానని చెప్పడంతో ముంబై వచ్చి అతడితోనే జీవించడం ప్రారంభించానని చాలాసార్లు తనను కొట్టారని తెలిపింది. 2025 ఫిబ్రవరిలో తనను విడిచి పెట్టాడని.. ఫిర్యాదు చేస్తే తన అసభ్యకరమైన పోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. ఇదిలా ఉంటే సనోజ్ మిశ్రా కుంభమేళా మోనాలిసాకు ది డైరీ ఆఫ్ మణిపూర్ సినిమాలోని ఓ పాత్రకు ఆమెను ఎంపిక చేసుకున్నాడు...

## తెలుగుదనం ఉట్టిపడుతున్న అనన్యనాగళ్ల

అందాల ముద్దుగుమ్మ అనన్యనాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో వరసగా వెబ్ సిరీస్ లు, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ సమయం దొరికినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తుంటుంది. అంతే కాకుండా వరస ఫొటో షూట్స్ చేస్తూ.. కుర్రకారును తన వైపుకు లాక్కుంటుంది. ఇక తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో ట్రెడిషనల్ లుక్ లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ఉగాది పండుగ సందర్భంగా లంగావోణీలో అందంగా తయారైంది ఈ తెలుగు పిల్ల. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్





అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్, అనన్యను చూస్తే తెలుగు అందం ఉట్టిపడుతుంది. పరికిణిలో ఎంత ముద్దుగుందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

## నేను తెలుగు సినిమాలు చూస్తా

### రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వానిందు హసరంగా

తాను తెలుగు సినిమాలు చూస్తానని శ్రీలంక స్టార్ స్పిన్నర్, రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వానిందు హసరంగా తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హసరంగా (4/35) అద్భుత ప్రదర్శన కనబర్చాడు. క్రీజులో సెట్ అయిన రాహుల్ త్రిపాఠి(23), రుతురాజ్ గైక్వాడ్(63), శివమ్ దూబే(18)లతో పాటు విజయ్ శంకర్(9)ను హసరంగా పెవిలియన్ చేర్చి సీఎస్‌కే పతనాన్ని శాసించాడు.వికెట్ తీసిన ప్రతీసారి పుష్ప ఐకానిక్ 'తగ్గేదేలే'స్టైల్‌లో హసరంగా సంబరాలు చేసుకున్నాడు. ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హసరంగాను.. పుష్ప సెలెబ్రేషన్స్ గురించి ప్రశ్నించగా.. తాను తెలుగు, తమిళం, మళయాళం సినిమాలు చూస్తానని వెల్లడించాడు.'బేసిక్స్ తగ్గట్లు నేను బౌలింగ్ చేశాను. స్టంప్ లైన్‌తో పాటు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో బంతులు వేసాను. మా బ్యాటర్లు భారీ లక్ష్యాన్ని నమోదు చేయడంతో మా పని సులువైంది. రుతురాజ్ గైక్వాడ్‌ను ఔట్ చేయడం చాలా సంతోషాన్నిచ్చింది. అతను డేంజరస్ బ్యాటర్. అతను ఔటవ్వకుంటే.. మ్యాచ్‌ను మా నుంచి లాగేసేవాడు. మా ఫీల్డర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్ ఇచ్చిన క్యాచ్‌లు అద్భుతంగా అందుకున్నారు. వికెట్ తీసినప్పుడు పుష్ప స్టైల్‌లో సంబరాలు చేసుకోవడం నచ్చింది. భారత్‌లో




నేను తెలుగు, మలయాళంతో పాటు తమిళ సినిమాలు చూస్తుంటా. మరీ ముఖ్యంగా పుష్ప సినిమాను చాలా సార్లు చూశాను. అందుకే అలా సంబరాలు చేశాను. మా జట్టుకు అద్భుతమైన బౌలింగ్ లైనప్ ఉంది. మిడిల్ ఓవర్లలో కట్టడి చేస్తున్నాం. జట్టులో నాకు విభిన్నమైన బాధ్యతలు ఉన్నాయి. కొత్త బంతితో పాటు పాత బంతితో బౌలింగ్ చేయాలి.'అని హసరంగా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ ద్వారా హసరంగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓ మ్యాచ్‌లో నాలుగు అంతకంటే ఎక్కువ వికెట్ల ప్రదర్శన చేసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో సోహైల్ తన్వీర్.. సీఎస్‌కేపైనే ఆరు(6/14) వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే చెన్నైపై నాలుగు కంటే ఎక్కువ వికెట్లు తీసిన మూడో స్పిన్నర్ హసరంగ. 2011లో ముంబై తరఫున హర్భజన్ సింగ్(5/18), కేకేఆర్ తరఫున బ్రాడ్ హాగ్(4/29) 2015లో ఈ ఫీట్ సాధించారు.

# బ్లాక్ శారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్



అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డే



బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి

### ఆటగాళ్లకు హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్లు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవసరం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయగలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.


# క్రీడోదయం

# మాకు కూడా అవకాశం ఇవ్వాలి

### ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై శార్దూల్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో భారీ స్కోర్లు నమోదవ్వడంపై లఖ్‌నవూ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వంటివి ఐపీఎల్ నుంచి తీసేయాలని బీసీసీఐని విజ్ఞప్తి చేశాడు. ఐపీఎల్‌లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన, సమానమైన అవకాలను కల్పించాలని కోరాడు. బీసీసీఐ ఏకపక్ష పోటీలకు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఐపీఎల్?లో బ్యాటర్లతో పాటు బౌలర్లకు న్యాయమైన అవకాశం ఇవ్వాలి. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు. బౌలర్లందరూ ఇదే కోరుకుంటున్నారు. బౌలర్లలో చాలా మంది ఇదే విషయంపై బహిరంగంగా మాట్లాడకపోవచ్చు. పిచ్ పరిస్థితుల గురించి మీడియా ముందు మాట్లాడటానికి లేదా ఇంటర్వ్యూలు ఇవ్వడానికి వారికి అవకాశం లభించకపోవచ్చు' 'బౌలర్లు అడుగుతోంది ఆటలో సమానత్వం. సమతూకంగా ఉండేటట్లు పిచ్ సిద్ధం చేయడమే. బ్యాటర్లు వచ్చి బౌలర్లను ఊతికి ఆరేస్తున్నారు. గేమ్ ఏకపక్షంగా ఉండకూడదు. హై స్కోరింగ్ పిచ్?లు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వంటివి ఐపీఎల్ ఎంటర్టైన్ మెంట్ ఫ్యాక్టర్ కావొచ్చు. కానీ వీటిని తొలగించాలి. బౌలర్లకు సమానమైన, న్యాయమైన అవకాశాలు ఇవ్వాలి' అని శార్దూల్ వ్యాఖ్యానించాడు. అలాగే హై స్కోరింగ్ మ్యాచ్?లు బ్యాటింగ్ అనుకూల పిచ్?ల ఫలితమని అన్నాడు. 'ఇంపాక్ట్ రూల్ ప్రకారం చాలా మంది బ్యాటర్?నే ఆడిస్తున్నారు. ముఖ్యంగా ఛేజింగ్ చేస్తున్నప్పుడు అలానే చేస్తున్నారు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడూ అంతే. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఒక వినోద అంశం. దీని వల్ల మ్యాచ్ స్వరూపాలే మారిపోతున్నాయి. ఐపీఎల్?లో జట్లు 250 స్కోరు చేయడానికి ఇంపాక్ట్ రూల్ ఒక్కటే కారణం కాదు. బ్యాటింగ్ అనుకూల పిచ్?లు కూడా' అని శార్దూల్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 18 మెగా వేలంలో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను మొదట ఏ జట్టూ కొనుగోలు చేయలేదు. అయితే పేసర్ మొహిసిన్ ఖాన్?కు గాయం కావడం వల్ల లఖ్ నవూ ఈ ఆటగాడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది. అనుకోకుండా ఈసారి వచ్చిన శార్దూల్ అంతే అనూహ్యంగా రాణిస్తున్నాడు. ఢిల్లీపై తొలి మ్యాచ్?లో రెండు వికెట్లు పడగొట్టిన అతడు, తర్వాత సన్ రైజర్స్ తో పోరులో ఐపీఎల్ కెరీర్‌లోనే ఉత్తమ ప్రదర్శన (4/34) చేశాడు. రెండు మ్యాచ్?ల్లో ఆరు వికెట్లు పడగొట్టాడు.

# పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఆర్సీబీ



గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ 2025లో జరిగిన 11వ మ్యాచ్‌లో ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఓటమిపాలైంది. ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎడిషన్‌లో రాజస్థాన్ రాయల్స్ తొలి విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో ఓటమి చెందడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖపట్నంలో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండవ విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తమ తొలి మ్యాచ్‌లో నెగ్గింది. ఆపై వరుస రెండు మ్యాచ్‌లలో సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా రెండో మ్యాచ్ ఓడిపోయింది. ఆదివారం మ్యాచ్‌ల తరువాత చూస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. 4 పాయింట్లు 2.266 రన్‌రేటుతో ఆర్సీబీ టాప్‌లో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గినా 1.32 రన్ రేటుతో రెండో స్థానంలో ఉంది. లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ వరుసగా 3, 4, 5 స్థానాల్లో ఉన్నాయి. టాప్ 5 జట్లలో ఐపీఎల్ నెగ్గిన జట్టు గుజరాత్ మాత్రమే ఉంది. మూడు ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన కోల్ కతా జట్టు 2 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, ఒకటి ఓడింది. -0.308 రన్ రేటు ఉన్నా 6వ స్థానంలో నిలిచింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గి, రెండు మ్యాచ్ లలో ఓడిపోయింది. -0.771 రన్ రేటుతో 7వ స్థానంలో నిలిచింది. ఒక ఐపీఎల్ ట్రోఫీ సాధించిన సన్ రైజర్స్ హైదరాబాద్ 3 మ్యాచ్ లలో ఒకటి నెగ్గగా, రెండు మ్యాచ్ లలో ఓడింది. -0.871 రన్ రేటుతో 8వ స్థానంలో ఉంది. తొలి ఐపీఎల్ విన్నర్ రాజస్థాన్ రాయల్స్ మూడు మ్యాచ్ లాడి ఒకదాంట్లో నెగ్గి, రెండింట్లో ఓడిపోయింది. -1.112 రన్ రేటుతో 9వ స్థానానికి పడిపోయింది. 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గిన ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఆడిన రెండు మ్యాచ్ లలోనూ ఓడిపోయింది. -1.163 రన్ రేటుతో అట్టడుగున నిలిచింది.

# వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..

రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్థకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.

# రియాన్ పరాగ్‌కు ఫైన్

### స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించారు. ఐపీఎల్ 2025లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైన రెండో కెప్టెన్ రియాన్ పరాగ్. అతని కంటే ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఇదే కారణంతో జరిమానా ఎదుర్కొన్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఆ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ జట్ల కెప్టెన్‌లు చెల్లించాల్సిన మొత్తం ఇది. ఐపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, స్లో ఓవర్ రేట్‌కు సంబంధించి రియాన్ పరాగ్ జట్టు చేసిన మొదటి తప్పు ఇది కాబట్టి, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సెక్షన్ 2.22 ప్రకారం అతనికి రూ. 12 లక్షల జరిమానా విధించామని పేర్కొంది. రియాన్ పరాగ్ కంటే ముందు, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో అతను ఒక మ్యాచ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చాడు. ఆ నిషేధం కూడా స్లో ఓవర్ రేట్ కారణంగానే విధించబడింది. వాస్తవానికి, ఒక సీజన్‌లో ఒక కెప్టెన్ మూడుసార్లు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడితే, అతనికి ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. రియాన్ పరాగ్ విషయానికొస్తే, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ, బ్యాటింగ్ రెండూ అద్భుతంగా సాగాయి. ధోని కోసం అతను స్పిన్నర్ల ఓవర్లను ఆదా చేసిన విధానం, కెప్టెన్‌గా అతని ఆ నిర్ణయానికి మంచి ప్రశంసలు లభించాయి. అలాగే బ్యాటింగ్‌లో అతను 28 బంతుల్లో 37 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 6 పరుగుల దూరంలో ఆగిపోయింది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి ఓవర్‌లో చెన్నై విజయానికి 19 పరుగులు అవసరం కాగా, ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ దానిని సమర్థవంతంగా అడ్డుకొని తన జట్టుకు విజయాన్ని అందించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609